TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 94 | ఎడిటర్ : ఎం. రమేష్ | మంగళవారం, మార్చి 05, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

# ఆంధ్రప్రదేశ కోసమే టీడీపీ-జనసేన పొత్తు

- అభివృద్ధి ఏదో..దోపిడీ ఏదో గుర్తించండి
- కియాను తెచ్చి 12 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం
- జగన్ పాలనలో అంతా విధ్వంసమే
- వలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తాం
- పెనుకొండ సభలో చంద్రబాబు వెల్లడి







స్వార్థం కోసం తెదేపా-జనసేన కలవలేదని.. ఆంధ్రప్రదేశ్‌ను రక్షించు కునేందుకే కలిశాయని తెలుగుదేశం అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. పెనుకొండలో నిర్వహించిన ' రా.. కదలిరా' సభలో ఆయన మాట్లాడారు. ఏది అభివృద్ధో..?ఏది దోపిడీనో.. గుర్తించి వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటేయాలని పిలుపునిచ్చారు. సాగునీరు ఇస్తే చాలు.. రాయలసీమ రైతులు బంగారం పండిస్తారు. అనంతపురం జిల్లా అంటే నాకు ఎంతో ఇష్టం. అత్యంత తక్కువ వర్షపాతం ఉన్నది ఇక్కడే. కరవు జిల్లాను సస్యశ్యామలం చేయాలని తెదేపా హయాంలో సంకల్పించాం. కియా పరిశ్రమ తెచ్చి వేలమందికి ఉపాధి కల్పించాం. గొల్లపల్లి రిజర్వాయర్‌ను 18 నెలల్లో పూర్తి చేశాం. కియాలో ఇప్పటివరకు 12 లక్షల కార్లు తయారయ్యాయి. దీని వల్ల ప్రత్యక్ష, పరోక్షంగా 50 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. అనంతపురం జిల్లాలో బిందు, తుంపర సేద్యం మరింత పెరగాలి. 2014లో ఈ ప్రాంతం ఎలా ఉంది.. ఇప్పుడెలా ఉంది? మేం అధికారంలో ఉంటే సాగునీరు, పెట్టుబడులు, ఉపాధి పెరిగేవి. అహంకారంతో రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వ్యక్తిని ఇంటికి పంపాలి. స్కీమ్‌ల్లో కూడా స్కామ్‌లు చేసే వ్యక్తి జగన్.. రాయలసీమకు తెచ్చిన పెట్టుబడులు ఏమిటో జగన్ చెప్పాలి. ఈ ఐదేళ్లలో ఏదైనా ప్రాజెక్టు నిర్మించారా? రాయలసీమకు ఏ పార్టీ మేలు చేసిందో ప్రజలు గ్రహించాలి. అభివృద్ధిలో మా పార్టీతో పోల్చుకోవద్దని జగన్‌ను కోరుతున్నాం. వివేకా హత్య కేసులో అనేక పిల్లిమొగ్గలు వేసింది ఎవరు? జాకీ పరిశ్రమ వెళ్లిపోవడానికి కారకులెవని అన్నారు. - పెనుకొండ, పీపుల్స్ మోటివేషన్

4

## శ్రీశైలంలో వైభవంగా శివరాత్రి ఉత్సవాలు



శ్రీశైలం,మార్చి4(పీపుల్స్ మోటివేషన్) :

శ్రీశైలం మల్లికార్జున స్వామివారి పుణ్యక్షేత్రంలో శివరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలను తిలకించేందుకు తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. సోమవారం నల్లమల అడవుల నుంచి భారీ సంఖ్యలో భక్తులు కాలినడకన శ్రీశైలానికి చేరుకుంటున్నారు. నాగులూటి నుంచి పెద్దచెరువు, భీమునికొలను, కైలాస ద్వారం లాంటి దట్టమైన అటవీ ప్రాంతాల నుంచి భక్తులు పాదయాత్ర చేసుకుంటూ శ్రీశైలానికి వేలాదిగా తరలివస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఇవాళ రాత్రి 7 గంటలకు స్వామి అమ్మవార్లకు మయూర వాహన సేవ, గ్రామోత్సవం నిర్వహించనున్నారు.

## టెన్త్ విద్యార్థుల హాల్‌టిక్కెట్లు విడుదల

అమరావతి, మార్చి4(పీపుల్స్ మోటివేషన్) :

ఏపీలో పదో తరగతి పరీక్షల హాల్ టిక్కెట్లు విడుదలయ్యాయి. ఈ హాల్‌టిక్కెట్లను అధికారిక వెబ్‌సైట్ నుంచి విద్యార్థులే నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. డౌన్‌లోడ్‌కు విద్యార్థి పేరు, జిల్లా పేరు, పాఠశాల పేరు, పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. మార్చి 18 నుంచి 30 వరకు టెన్త్ పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45గంటల వరకు నిర్వహించనున్నారు.


## ఏపీ ప్రభుత్వానికి.. హైకోర్టులో గట్టి షాక్

### టెట్, డీఎస్సీ పరీక్షల మధ్య నాలుగు వారాల గడువు ఉండాలి

అమరావతి,మార్చి4(పీపుల్స్ మోటివేషన్):

టెట్, డీఎస్సీ పరీక్షలకుసంబంధించి ఏపీ ప్రభుత్వానికి హైకోర్టులో గట్టి షాక్ తగిలింది. టెట్, డీఎస్సీ పరీక్షల మధ్య నాలుగు వారాలు కనీస సమయం ఉండాలని హైకోర్ట్ తీర్పు నిచ్చింది. మార్చ్ 15 నుంచి ఇచ్చిన డీఎస్సీ షెడ్యూల్‌ను ధర్మాసనం సస్పెండ్ చేసింది. టెట్ పరీక్ష ఫలితాలు మార్చి 14న వస్తున్నాయని , మార్చి 15 నుంచి డీఎస్సీ పరీక్షలు పెట్టడంపై హైకోర్ట్‌లో పలువురు విద్యార్థులు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై సోమవారం హైకోర్టులో విచారణకు రాగా... పిటిషనర్ల తరపున న్యాయవాది జువ్వాడి శరత్ చంద్ర వాదనలు వినిపించారు. కేవలం ఒక్క రోజు సమయంలో విద్యార్థులు ఎలా ప్రిపేర్ అవుతారని శరత్ చంద్ర ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఎప్పుడు అటువంటి షెడ్యూల్ ఇవ్వలేదని వాదించారు. నిరుద్యోగుల హక్కులను హరిస్తున్నారని న్యాయవాదలు ఆందోళన వ్యక్తం చేశారు. పిటిషనర్ల తరపున న్యాయవాదుల వాదనలను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు.. మార్చ్ 15 నుంచి ఇచ్చిన డీఎస్సీ షెడ్యూల్‌ను సస్పెండ్ చేసింది. టెట్ ఫలితాలు, డీఎస్సీ పరీక్షలకు నాలుగు వారాలు కనీసం సమయం ఉండాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఐదేళ్ల తరువాత ఇచ్చిన షెడ్యూల్ ఎలాంటి ప్రణాళిక లేకుండా ఇవ్వడంపై హైకోర్ట్ అభ్యంతరం వ్యక్తం చేసింది.



మంగళవారం । మార్చి । 05 । 2024

02 జనరల్ న్యూస్

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# పేదలకు ఇంటి స్థలాలకు సర్వహక్కులు - ఆర్థిక మంత్రి బుగ్గన





- పేదలు ఆత్మగౌరవంతో బతకాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పం
- నేటి నుంచే బేతంచెర్లకు పుష్కలంగా స్వచ్ఛమైన కృష్ణా జలాలు
- బేతంచెర్లలో 1250 మంది లబ్ధిదారులకి హక్కు పత్రాల పంపిణీ

**బేతంచెర్ల, మార్చి 04 (పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ ఇల్లు నిర్మించుకోవాలన్న కళ వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమైందని ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. సోమవారం పట్టణంలోని శిరిడి సాయి కళ్యాణ మండపంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి స్థలలపై పేదలకు సర్వహక్కులు కల్పించిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనని ,పేదలు ఆత్మ గౌరవంతో బతకలన్నదే ముఖ్యమంత్రి సంకల్పమని అన్నారు. పదేళ్ల తర్వాత ఇంటి స్థలంపై అన్ని హక్కులు ఉండేలా లబ్ధిదారులకు ఉచితంగా స్థలాలకు రిజిస్ట్రేషన్ కన్వేయన్స్ డీడ్స్ అందచేసినట్లు తెలిపారు. పట్టణంలో 1250 మంది లబ్ధిదారులకు సర్వహక్కు పత్రాలు పంపిణీ చేశారు. ప్రక్రియ పూర్తికాగానే మరో 1750 మందికి హక్కు పత్రాలు అందచేస్తామని తెలిపారు.పేదల సంక్షేమం వల్ల డబ్బు వృథా అన్న ప్రతిపక్షాల హామీలను ప్రజలు నమ్ముతారా అన్నారు.ప్రజలే మా బలం..వారికి చేసిన మంచే మా ధైర్యమని,ఊరి పేర్లు తెలియని కొత్త కృష్ణులు ఊరూరా తిరగడం ఎన్నికల స్టంట్ అన్నారు.గత ప్రభుత్వంలో అర్హులైన పేదలకుఇళ్లపట్టాలుఅందాలంటే జన్మభూమి కమిటీలు ఎంపిక చేయడం, దళారులు లంచాలు తీసుకోవడం,నాయకులు, అధికారుల చుట్టూ పేద ప్రజలు ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి ఉండేదని మంత్రి బుగ్గన గుర్తు చేశారు. సీఎం జగన్ నాయకత్వంలోని ప్రభుత్వం వచ్చాక సచివాలయం, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా అర్హులను పారదర్శకంగా ఎంపిక చేసి కుల,మత, ప్రాంత, పార్టీలకు అతీతంగా సంక్షేమం ప్రజల ముంగిటకు చేరుస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో ఎన్నికల సమయంలో హామీల కురిపించి నిలబెట్టుకోని తెలుగుదేశం పార్టీని మహిళలు నిలదీయాలన్నారు.ప్రజలు రెండు పర్యాయాలు తనను నమ్మి ఓటేసి గెలపించినందుకే అభివృద్ధి చేశామని మంత్రి తెలిపారు. ప్రజలే తమ బలమని, వారికి ప్రభుత్వం చేసిన మంచే తమ ధైర్యమని మంత్రి స్పష్టం చేశారు. నేటి నుంచే బేతంచెర్ల ప్రజలకు స్వచ్ఛమైన కృష్ణా జలాలను తాగునీటిగా సరఫరా చేస్తున్నట్లు మంత్రి బుగ్గన స్పష్టం చేశారు. అంతకుముందు బేతంచెర్ల పట్టణంలో రూ.40 లక్షలతో తీర్చిదిద్దిన డిజిటల్ లైబ్రరీని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ చలం రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మురళీకృష్ణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ బాబుల్ రెడ్డి, ఆర్డీవో మహేశ్వరరెడ్డి, రెవెన్యూ, గ్రంథాలయ అధికారులు, బేతంచెర్ల ప్రజలు పాల్గొన్నారు.

# మేం సిద్ధం మాబూత్ సిద్ధం





**దేవనకొండ, మార్చి 04 (పీపుల్స్ మోటివేషన్):-**

ఈరోజు కుంకనూరు గ్రామంలో మేము సిద్ధం మాబూత్ సిద్ధం కార్యక్రమాన్ని దేవనకొండ వైకాపా మండల కన్వీనర్ జెసిఎస్ కన్వీనర్ రాజారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆలూరు వైకాపా నియోజకవర్గ ఇన్చార్జి సోదరుడు బుసినే. వెంకటేష్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... దేవనకొండ మండలంలోని కుంకునూర్ గ్రామంలో మండల కన్వీనర్ తో పాటు మండల నాయకులు పర్యటించి బూత్ కమిటీ సభ్యులను త్వరలో ఎన్నుకోవడం జరుగుతుందని అలాగే ఆ కమిటీ ద్వారా ప్రజల్లోకి నేరుగా ప్రతి ఇంటికి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న పథకాలను సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథులతోపాటు బూత్ కమిటీ సభ్యులు కూడా ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లి వివరించి మళ్లీ జగన్మోహన్ రెడ్డి ని సీఎం చేసుకోవాలని సూచించింది. ఆలూరు వైకాపా ఇన్చార్జ్ బుసినే విరుపాక్షి ని ఎమ్మెల్యేగా గెలిపించే దిశగా ముందడుగు వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు వైఎస్ఆర్సీపీ నాయకులు గ్రామ పెద్దలు మరియు గ్రామ వాలంటీర్స్ గృహ సారథులు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# మహిళలపై అత్యాచారాలు నిరసిస్తూ నారీ శక్తి వందన్







- 500 మంది విద్యార్థినులతో 2 కె వాక్

**నంద్యాల, మార్చి 04 (పీపుల్స్ మోటివేషన్):**

పశ్చిమ బెంగాల్లో సందేశ్ ఖలీలో మహిళలపై జరిగిన అత్యాచారాలను నిరసిస్తూ నారీశక్తి వందన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ మహిళా సాధికారత కు చేసిన కృషి, సంక్షేమ పథకాలు, సంస్కరణలు, పశ్చిమ బెంగాల్ లో మహిళలపై జరిగిన అత్యాచారాలను నిరసిస్తూ నారీ శక్తి వందన్ కార్యక్రమం నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు దాదాపు 500 మంది విద్యార్థినులతో టౌన్ హాల్ నుంచి శ్రీనివాస సెంటర్, సంజీవ నగర్ గేట్ వరకు 2కే రన్ కు జెండా ఊపి ప్రారంభించారు. భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బత్తిని స్వాతి ఆధ్వర్యంలో 500 మంది విద్యార్థులతో నారి శక్తి వందన్ కార్యక్రమంలో భాగంగా 2కె మారథాన్భారతీయ జనతా పార్టీ జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు వనిత శ్రీనివాసన్, రాష్ట్ర మహిళా మోర్చా నిర్మల కిషోర్, నంద్యాల జిల్లా అధ్యక్షులు బైరెడ్డి శబరి, నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు సూచనల మేరకు నారీ శక్తి వందన్ కార్యక్రమంలో భాగంగా రన్ ఫర్ నేషన్-రన్ ఫర్ మోడీ 2కె వాక్ కార్యక్రమాన్ని 500 మంది విద్యార్థులతో నంద్యాల జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బత్తిని స్వాతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సురవరం గీతామాధురి, నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు, రామకృష్ణ విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా నాయకులు మధుర, శ్రీవాణి, సౌజన్య, శ్రీ జ్యోతి పాల్గొన్నారు.. భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మేడం మురళీధర్ , కశెట్టి కృష్ణమూర్తి , డాక్టర్ ఇంటి ఆదినారాయణ గోపాలకృష్ణ పాల్గొన్నారు. అదేవిధంగా నంద్యాల పట్టణ అధ్యక్షులు కశెట్టి చంద్ర శేఖర్, శివ సాయి, ఉపేంద్ర , లక్ష్మి రెడ్డి పాల్గొన్నారు.. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## శివరాత్రి బ్రహ్మోత్సవాల సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లి, మార్చి 04(పీపుల్స్ మోటివేషన్):**

నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి శివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా బనగానపల్లె పట్టణం పొదుపు భవనంలో అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని బనగానపల్లె నియోజకవర్గం శాసనసభలో కాటసాని రామిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా బనగానపల్లె నియోజకవర్గం శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా జిల్లా నుంచే కాకుండా కర్ణాటక, తెలంగాణ రాష్ట్రల నుండి ఇక్కడికి భక్తులు రావడం జరుగుతుందని వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా దేవాలయ పరిసర ప్రాంతంలో పరిశుభ్రత, వచ్చే భక్తులకు మౌలిక వసతులు, రవాణా సౌకర్యం పోలీసువారి సహాయ సహకారాలు ఖచ్చితంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే స్వామి వారి ప్రసాదమైన లడ్డూలు క్వాలిటీతో తయారు చేయాలని అందులో ఎలాంటి క్వాలిటీ లేకుండా తయారు చేసినా కూడా చర్యలు తీసుకుంటాం అని చెప్పారు. అధికారులందరూ కలిసి శివరాత్రి బ్రహ్మోత్సవాలు దిగ్విజయం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బనగానపల్లె మండల అభివృద్ధి అధికారి శివరామయ్య, మండల తహసిల్దార్ రవీంద్రా రెడ్డి, యాగంటి దేవస్థానం పాలకమండలి చైర్మన్ బుచ్చిరెడ్డి, ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సై రామిరెడ్డి, ఫైర్ ఆఫీసర్ నరసింహులు, పాలక మండల సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

## శ్రీశైలం బయలుదేరిన శివ స్వాములు

- ఇరుముడులతో బయలుదేరిన శివ స్వామి మాల భక్తులు



**నంద్యాల/రుద్రవరం, మార్చి 04 (పీపుల్స్ మోటివేషన్):**

రుద్రవరం మండల పరిధిలోని బి.నాగిరెడ్డి పల్లె గ్రామం నుండి శివమాలధారన ధరించిన భక్తులు సోమవారం శ్రీశైల కొండకు బయలుదేరారు. 41 రోజుల పాటు నిష్ట భక్తిశ్రద్ధలతో శివ నామస్మరణతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఇరుముడి కట్టుకొని శివ నామస్మరణ స్మరించుచు మాలధారణ విడిచేందుకు శ్రీశైలం కొండకు బయలుదేరారు. శివస్వాములు కొండకు బయలుదేరుతున్న తరుణంలో కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు స్వామి మాలధారణ భక్తులు క్షేమంగా వెళ్లి రావాలని ఘనంగా గ్రామ ప్రజలు పెద్దలు వీడ్కోలు పలికారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోగలరు




**నందికొట్కూరు/పగిడ్యాల, మార్చి 04 (పీపుల్స్ మోటివేషన్):**

పగిడ్యాల గ్రామములోని బస్ స్టాండ్ ఆవరణంలో మాజీ జడ్పీటిసీ సభ్యులు పుల్యాల నాగిరెడ్డి మరియు సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న ఆధ్వర్యంలో కంటికి సంబంచిన వ్యాధులను గుర్తించుటకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని అమిలియో హాస్పటల్ యాజమాన్యం తెలిపింది. కావున ఈ అవకాశాన్ని పగిడ్యాల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని పేర్కొన్నారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

మంగళవారం । మార్చి । 05 । 2024



# శ్రీకృష్ణ టెంపుల్ లో గడ్డివాము దగ్ధం






**నంద్యాల, మార్చి 04 (పీపుల్స్ మోటివేషన్) :**

నంద్యాల పట్టణం పద్మావతి నగర్ లో ఉన్న శ్రీకృష్ణుని టెంపుల్ లో ఈ రోజు ఉదయం షార్ట్ సర్క్యూట్ వల్ల గడ్డివాము కాలిపోవడంతో ఈ విషయం తెలుసుకున్న నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని వాటిని పరిశీలించి అక్కడున్న వారితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీకృష్ణ టెంపుల్ లో ఆవులకు దాన కాలిపోవడంతో దాన లేక ఇబ్బందులు పడుతున్న ఆవులకు కావలసిన దాన ఇస్తానని ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన టిడిపి నాయకులు మరియు శ్రీకృష్ణ టెంపుల్ నిర్వాహకులు ఎన్ఎండి ఫిరోజ్ మానవత్వం చాటుకున్నారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# నంద్యాల అసెంబ్లీ సీటు టిడిపి నెగ్గగలదా..!








- **ఇంట్లో తమ్ముడిని, పార్టీలో నాయకులను కలుపుకు పోతున్నారా..!**
- **పార్టీ అధ్యక్షుడు వ్యూహం ఫలించునుందా..!**

నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎన్.ఎం.డి ఫారుక్ సోదరులలో చివరివాడు ఎన్నికలలో ముఖ్యంగా పోలింగ్ సరలిని తనదైన శైలిలో నడిపించే వ్యూహకర్త ఎన్ఎండి ఖుద్దూస్ తన సోదరుడైన ఫారూఖ్ వెంట సైకిల్ పై ప్రయాణం చేస్తున్నాడా లేదా 1985 నుండి 2019 వరకు జరిగిన ఎన్నికలలో ఎన్.ఎం.డి ఫారుక్ 1985 మరియు 1994 1999 మూడు పర్యాయములు ఎమ్మెల్యేగా గెలుపొంది. రాష్ట్రస్థాయి పదవులను చేపట్టడం జరిగింది 1989-2004 లలో శాసనసభ కు పోటీ చేసి ఓడిపోవడం జరిగింది అలాగే 2009, 2014, 2019 పర్యాయములు పార్లమెంటు సభ్యుడిగా పోటీ చేసి ఓడిపోయారు. మొత్తం ఎమ్మెల్యే మరియు ఎంపీ స్థానాలకు 8 పర్యాయములు పోటీ చేస్తే మూడు పర్యాయములు గెలుపొందడం జరిగింది. 2017లో నంద్యాల ఎమ్మెల్యే స్వర్గీయ భూమనాగిరెడ్డి ఆకస్మిక మరణంతో జరిగిన పరిణామాల వలన ఎమ్మెల్సీ గా ఎన్నికై మంత్రి పదవి మండలి చైర్మన్ గా కొనసాగారు. ప్రతి ఎన్నికలలో పోలింగ్ రోజున తీసుకోవలసిన జాగ్రత్తలు పోలింగ్ సరళి తదితర విషయాలలో మంచి పట్టు ఉన్న కుద్దూస్ 2024 ఎన్నికలలో మౌనం వహించారు. పోలింగ్ బూతులలో ఏజెంట్లుగా నియమించే వ్యక్తుల వివరాల విషయంలో జాగ్రత్త అలాగే స్థానిక నాయకుల మధ్య చిన్న చిన్న పొరపొచ్చాలను సరి చేయడంలో పోలింగ్ రోజున పోలింగ్ ప్రశాంతంగా జరిగే విధంగా ఏజెంట్లను అప్రమత్తం చేయడంలో ఆయనకు మంచి అనుభవం ఉంది. కాలం మారింది వారసులు వచ్చారు. అన్నదమ్ముల మధ్య ఉన్న అవగాహన వారసుల మధ్య లేకపోవడం పినతండ్రి సేవలు తమ తండ్రికి అవసరం లేదనుకున్నారా అనువుగాని చోట అధికుల మన రాదని కుద్దూస్ మౌనంగా ఉన్నాడా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఒకవైపు మాజీ ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి అంశం మరోవైపు తమ్ముడి మౌనం ఈ రెండింటిని అపార అనుభవం కలిగిన ఫరూక్ ఏ విధంగా పరిష్కరించుకుంటాడో సమయస్ఫూర్తితో సమస్యను పరిష్కరించుకొని మంచి ఫలితాన్ని పొందుతాడో వేచి చూడాలి తెలుగుదేశం పార్టీ సీనియర్లు ఇతర నాయకులు మాజీ ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ని ఫారుక్ లేదా అతని కుమారుడు వీలైతే ఇద్దరు వెళ్లి బ్రహ్మానందడితో చర్చలు జరపవలసిన అవసరం ఉందని సమస్యలను మాట్లాడుకొని ఎన్నికలలో కలిసి పని చేస్తే మంచిదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అయితే టిడిపి ఇన్చార్జ్ గా నియమించిన తర్వాత ఫారుక్ స్వయంగా భూమా బ్రహ్మం ఇంటికి వెళ్లి కార్యక్రమాలకు ఆహ్వానించిన రాకపోవడం ఇంటింటికి బ్రహ్మన్న కార్యక్రమాన్ని చేపట్టడం తో ఇద్దరి మధ్య దూరం పెరిగిందా తిరిగి కలవకపోతే నష్టపోయేది ఎవరనేది ఇద్దరూ ఆలోచన చేస్తారా చంద్రబాబు మాటకు విలువ ఇస్తారా వేచి చూడాలి.

# మేఘన్న చేయూత...

**శ్రీరంగాపూర్/వనపర్తి, మార్చి 04 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపురం మండల కేంద్రంలోని జానంపేట గ్రామానికి చెందిన టైలర్ జబ్బార్ నిన్న అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం మండల నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ మేఘన్న చేయూత క్రింద ఆర్థిక సాయం చేయవలసిందిగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి నాయకులను ఆదేశించడం జరిగింది. మరణించిన కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో.. కాంగ్రెస్ నాయకులు వి.విజయకుమార్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఎండీ ఉమార్ చేతుల మీదుగా 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం మేఘన్న చేయూత క్రింద అందించడం జరిగింది. మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామని మండల నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి జె.ఆశన్న, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈరపాగా కురుమన్న, జానంపేట మాజీ సర్పంచ్ నాగన్న, కాంగ్రెస్ నాయకుల నరసింహ, మేఘన్నాతం గౌడు, పెద్దమసన్న, జి.నరేష్ రెడ్డి, గ్రామ యువ నాయకులు మరియు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



## పోలియో చుక్కలు వేయించండి అంగవైకల్యాన్ని అరికట్టండి...



**పెబ్బేర్, మార్చి 04 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మండలంలో శాఖాపూర్ గ్రామంలో పోలియో నేషనల్ ఇమ్యునైజేషన్ డే సందర్భంగా రెండవ రోజు పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించారు. ఐదేండ్ల లోపు చిన్నారులకు పిహెచ్సీ సత్యమ్మ ఆధ్వర్యంలో సిస్టర్స్ దీవేనమ్మా, పోలియో చుక్కలను వేశారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు పిహెచ్సీ సత్యమ్మ, దీవేనమ్మ విజ్ఞప్తి చేశారు. పోలియో మహమ్మారిని సమూలంగా నిర్మూలించేందుకు చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమానికి రాష్ట్ర వైద్యారోగ్య శాఖా ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ నెల 3 నుంచి మూడు రోజుల పాటు ఐదేండ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేసేందుకు కార్యాచరణ రూపొందించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రయాణ ప్రాంగణాలలో ప్రత్యేక కేంద్రాలు, మొబైల్ టీంలు ఏర్పాటు చేశారు. శాఖాపూర్ గ్రామంలో ఈ నెల 3 నుండి తేదీ రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల ప్రాథమిక పాఠశాలలో పోలియో చుక్కలు వేశారు. మొదటి రోజు వేసుకోని వారికి మార్చి 4 వ తేదీ ఈ రోజు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి సర్వే చేపట్టి పోలియో చుక్కలు వేసుకోని వారిని గుర్తించి వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమం మార్చి 5 తేదీ వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యాక్రమంలో పిహెచ్సీ సత్యమ్మ, ఎఎన్ఎం దీవేనమ్మ, అంగన్వాడీ టీచర్లు తిరుపతమ్మ, జయమ్మ, రమాదేవి, అనసూయ, ఆశా కార్యకర్తలు భారతి, సుకన్య, వీరమ్మ, సరితా తదితరులు పాల్గోన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన రాములు యాదవ్



**శ్రీరంగాపూర్/వనపర్తి, మార్చి 04 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజిఎస్ నిధుల ద్వారా సిసి రోడ్డు పనులు ప్రారంభించిన శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు రాములు యాదవ్. రాములు యాదవ్ మాటాడుతూ.. ఎమ్మెల్యే రూ. 12,00,000/- వెంకటాపూర్ గ్రామానికి మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్ని గ్రామ అభివృద్ధికి తోడ్పడతనని చెప్పడం అందరూ సంతోషించదగ్గ విషయమని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.రాములు యాదవ్, శ్రీనివాస్ గౌడ్ సింగల్ విండో డైరెక్టర్ వెంకటస్వామి గ్రామ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయుడు ఎస్టీ సెల్ అధ్యక్షులు రఘు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిన్న గౌడ్ ఎస్సీ సెల్ ఆశన్న ఎస్సీ సెల్ కురుమన్న వెంకటాపూర్, మండల నాయకులు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## 6వ తేదీన డాక్టర్ జి.చిన్నారెడ్డి వనపర్తి రాక

- **బుద్ధారం గండి ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి భారీ ర్యాలీ**

**శ్రీరంగాపూర్ /వనపర్తి, మార్చి 04 (పీపుల్స్ మోటివేషన్):-**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జి చిన్నారెడ్డి మొదటిసారిగా వనపర్తి పట్టణ కేంద్రానికి వస్తున్న సందర్భంగా భారీ ర్యాలీతో స్వాగతం పలకడం జరుగుతుంది. కావున కాంగ్రెస్ పార్టీ జిల్లా పట్టణ కమిటీ మండల అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ మహిళ యూత్ కాంగ్రెస్ ఫిషర్మెన్ కమిటీ ఎన్ ఎస్ యు ఐ సోషల్ మీడియా సేవాదళ్, ఐ ఎన్ టి యు సి వనపర్తి నియోజకవర్గం అన్ని స్థాయిల నాయకులు గౌరవ చిన్నారెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనగలరని మనవి. సమయం తేదీ (6/3/2024.) బుధవారం గండి ఆంజనేయ స్వామి దేవాలయం ఉదయం 10:00 గంటల నుంచి ప్రారంభం శ్రీనివాస పద్మావతి గార్డెన్ 1:30 లకు సన్మాన కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఆంధ్రప్రదేశ్ కోసమే టీడీపీ-జనసేన పొత్తు



















- అభివృద్ధి ఏదో..దోపిడీ ఏదో గుర్తించండి
- కియాను తెచ్చి 12 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం
- జగన్ పాలనలో అంతా విధ్వంసమే
- వలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తాం
- పెనుకొండ సభలో చంద్రబాబు వెల్లడి

**పెనుకొండ, మార్చి4(పీపుల్స్ మోటివేషన్) :**

స్వార్థం కోసం తెదేపా-జనసేన కలవలేదని.. ఆంధ్రప్రదేశ్‌ను రక్షించు కునేందుకే కలిశాయని తెలుగుదేశం అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. పెనుకొండలో నిర్వహించిన ' రా.. కదలిరా' సభలో ఆయన మాట్లాడారు. ఏది అభివృద్ధో..?ఏది దోపిడీనో.. గుర్తించి వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటేయాలని పిలుపునిచ్చారు. సాగునీరు ఇస్తే చాలు.. రాయలసీమ రైతులు బంగారం పండిస్తారు. అనంతపురం జిల్లా అంటే నాకు ఎంతో ఇష్టం. అత్యంత తక్కువ వర్షపాతం ఉన్నది ఇక్కడే. కరవు జిల్లాను సస్యశ్యామలం చేయాలని తెదేపా హయాంలో సంకల్పించాం. కియా పరిశ్రమ తెచ్చి వేలమందికి ఉపాధి కల్పించాం. గొల్లపల్లి రిజర్వాయర్‌ను 18 నెలల్లో పూర్తి చేశాం. కియాలో ఇప్పటివరకు 12 లక్షల కార్లు తయారయ్యాయి. దీని వల్ల ప్రత్యక్ష, పరోక్షంగా 50 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. అనంతపురం జిల్లాలో బిందు, తుంపర సేద్యం మరింత పెరగాలి. 2014లో ఈ ప్రాంతం ఎలా ఉంది.. ఇప్పుడెలా ఉంది? మేం అధికారంలో ఉంటే సాగునీరు, పెట్టుబడులు, ఉపాధి పెరిగేవి. అహంకారంతో రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వ్యక్తిని ఇంటికి పంపాలి. స్కీమ్‌ల్లో కూడా స్కామ్‌లు చేసే వ్యక్తి జగన్.. రాయలసీమకు తెచ్చిన పెట్టుబడులు ఏమిటో జగన్ చెప్పాలి. ఈ ఐదేళ్లలో ఏదైనా ప్రాజెక్టు నిర్మించారా? రాయలసీమకు ఏ పార్టీ మేలు చేసిందో ప్రజలు గ్రహించాలి. అభివృద్ధిలో మా పార్టీతో పోల్చుకోవద్దని జగన్‌ను కోరుతున్నాం. వివేకా హత్య కేసులో అనేక పిల్లిమొగ్గలు వేసింది ఎవరు? జాకీ పరిశ్రమ వెళ్లిపోవడానికి కారకులెవని అన్నారు. ధర్మవరాన్ని పీడిస్తున్న కేటుగాడు కేతిరెడ్డి. ఎర్రగుట్టను మింగేసిన వ్యక్తి ఆయన. రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి దందాలు, దౌర్జన్యాలు పెరిగాయి. తోపుదుర్తి లెక్కలన్నీ నా వద్ద ఉన్నాయి. అకౌంట్స్ సెటిల్ చేస్తా. మా కార్యకర్తలను వేధించిన వారిపై చర్యలు తప్పవు. ఈ ఐదేళ్లలో ఒక్కరికైనా ఉద్యోగం వచ్చిందా? నేనిచ్చింది ఐటీ ఉద్యోగాలు.. జగన్ ఇచ్చింది వాలంటీర్ ఉద్యోగాలు. తెదేపా - జనసేన అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా వాలంటీర్ వ్యవస్థ ఉంటుంది. ఎవరి ఉద్యోగం తీసేయం. వాలంటీర్లకు మంచి భవిష్యత్తు ఉంటుంది.. మీకు న్యాయం చేస్తాం. వారిని వైకాపా కోసం పనిచేయవద్దని కోరుతున్నా'అని చంద్రబాబు అన్నారు. వైసీపీ ప్రభుత్వం తెచ్చిన వలంటీర్ వ్యవస్థపై టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'మేం అధికారంలోకి వస్తే వలంటీర్లను తీసేయం.. ఎవరి ఉద్యోగం తొలగించం. అసలు ఆ ఆలోచనే చేయం. వారికి కచ్చితంగా న్యాయం చేస్తాం. మళ్లీ చెబుతున్నా.. తప్పకుండా వలంటీర్ల వ్యవస్థను కంటిన్యూ చేస్తాం. వలంటీర్లకు మంచి భవిష్యత్ ఉంటుంది. వలంటీర్లు ఎవరూ వైసీపీ కోసం పనిచేయవద్దు..' అని వలంటీర్లకు చంద్రబాబు అభయం ఇస్తూ.. ఒకింత శుభవార్తే చెప్పారు. అంతేకాదు.. టీడీపీ హయాంలో ఎన్నో ఐటీ ఉద్యోగాలు ఇస్తే వైసీపీ అధికారంలోకి వచ్చాక కేవలం వలంటీర్ ఉద్యోగాలు ఇచ్చిందని బాబు విమర్శలు గుప్పించారు. బాబు కామెంట్స్‌తో వలంటీర్లలో ఆందోళన.. భయం తొలగినట్లయ్యింది. వాస్తవానికి వలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామని చంద్రబాబు చెప్పడం ఇదేం మొదటిసారి కాదు. అయితే వైసీపీ మాత్రం వలంటీర్లలో లేనిపోని అనుమానాలు నూరిపోస్తుండటంతో వారిలో భయం మొదలైంది. టీడీపీ గెలిస్తే.. వలంటీర్ల వ్యవస్థ, సంక్షేమ పథకాలు ఇలా ఏవీ రావన్నట్లుగా ఇటీవల కాలంలో పదేపదే వైసీపీ నేతలు ప్రచారం చేస్తున్నారు. దీంతో మరోసారి చంద్రబాబు పెనుకొండ సభావేదికగా కుండబద్ధలు కొట్టారు. సో.. వలంటీర్లకు నిజంగా ఇది తియ్యటి శుభవార్తే అని చెప్పుకోవచ్చు. ఇక టీడీపీ మిత్రపక్షమైన జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా పలుమార్లు వలంటీర్లను కొనసాగిస్తామని.. ఎవరి పొట్టకొట్టమని మాటిచ్చిన విషయం అందరికీ తెలిసిందే. సో.. టీడీపీ-జనసేన గెలిస్తే ఇదే వలంటీర్ వ్యవస్థ ఉంటుందన్న మాట. అటు చంద్రబాబు.. ఇటు పవన్ కల్యాణ్ ఇద్దరూ అభయం ఇచ్చారు గనుక.. వలంటీర్లకు ఇక భయమే అక్కర్లేదు.

## వైకాపాలోకి భారీగా చేరికలు

- గజగన్ సమక్షంలో ఆళ్లగడ్డ బిజెపి నేతల చేరిక



**అమరావతి, మార్చి4(పీపుల్స్ మోటివేషన్) :**

ఏపీలో ఎన్నికల వేళ.. అభివృద్ధి మంత్రం వైపు పలు పార్టీ నేతలు ఆకర్షితులవుతున్నారు. గత కొన్నాళ్లుగా ప్రతిపక్షాలకు షాక్ తగిలేలా.. వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు కనిపిస్తున్నాయి. క్షేత్రస్థాయి కేడర్ మొదలు.. మాజీ మంత్రులు, కీలక నేతల దాకా అధికార పార్టీ కండువా కప్పుకుంటున్నారు. ఈక్రమంలో తాజాగా.. ఆళ్లగడ్డ బీజేపీ ఇంఛార్జి భూమా కిషోర్‌రెడ్డి వైఎస్సార్‌సీపీలో చేరారు. సోమవారం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఆయన.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. కిషోర్ రెడ్డితో పాటు భూమా వీరభద్రారెడ్డి, గంధం భాస్కర్‌రెడ్డి, అంబటి మహేశ్వరరెడ్డి, పలువురు స్థానిక బీజేపీ నేతలు సైతం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి (నాని), వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆళ్ళగడ్డ బీజేపీ ఇంఛార్జి భూమా కిషోర్ రెడ్డి. కిషోర్ రెడ్డితో పాటు వైఎస్ఆర్‌సీపీలో చేరిన భూమా వీరభద్రారెడ్డి, గంధం భాస్కర్‌రెడ్డి, అంబటి మహేశ్వరరెడ్డి, పలువురు స్థానిక బీజేపీ? నేతలు ఉన్నారు. 'భూమా అఖిల ప్రియ ఓ క్రిమినల్. ఆమె.. ఆమె భర్త కలిసి కిడ్నాప్‌లు, దొంగ తనాలు, కబ్జాలు చేస్తున్నారు. అలాంటి అరాచక వాదులు గెలవకూడదు అని వై ఎస్సార్ కాంగ్రెస్ లో చేరాను. ఆళ్లగడ్డలో వైఎస్సార్‌సీపీ భారీ మెజారిటీతో గెలుస్తుంది. గంగుల నానిని గెలిపించడం కోసం భూమా కుటుంబం పనిచేస్తుంది. భూమా కుటుంబ మొత్తం అఖిల ప్రియకి వ్యతిరేకంగా పనిచేస్తాం. సీఎం జగన్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసి పార్టీలో చేరాను. ఏపీలో బీజేపీ నాయకులు టీడీపీ ఇచ్చే సీట్ల కోసం ఎదురు చూస్తున్నారేగానీ.. నేతల, కార్యకర్తల మనోభావాలను పట్టించుకోవడం లేదు' భూమా కిషోర్ అన్నారు.పీసీసీ కిసాన్ సెల్ ప్రెసిడెంట్ జెట్టి గురునాథరావు, జంగారెడ్డిగూడెం మాజీ జెడ్పీటీసీ ముప్పిడి శ్రీనివాస్ సీఎం జగన్ సమంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ పీవీ మిథున్‌రెడ్డి, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళ నాని పాల్గొన్నారు.

## పికెకు ఇక్కడ ఏం తెలుసు: జోగి రమేశ్

**విజయవాడ, మార్చి4(పీపుల్స్ మోటివేషన్) :**

ఒక పీకే(పవన్ కల్యాణ్) అయిపోయాడు.. ఇప్పుడు ఇంకొక పీకే(ప్రశాంత్ కిషోర్) వచ్చాడంటూ.. మంత్రి జోగి రమేష్ విసుర్లు విసిరారు. తాజాగా ఏపీ రాజకీయాలపై ప్రశాంత్ కిషోర్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. మంత్రి జోగి రమేష్ పలు ప్రశ్నలు సంధించారు. ప్రశాంత్ కిషోర్‌కి అసలు ఆంధ్రాలో టీమ్ ఉందా?.. అతను సర్వేలెప్పుడు చేశాడు?. ఐ ప్యాక్ కి ప్రశాంత్ కిషోర్ కి సంబంధం లేదు. ఎల్లో మీడియాలో డబ్బాలు కొట్టేందుకు ఆయనేవో రెండు మాటలు మాట్లాడాడు. ప్రశాంత్ కిషోర్ పెట్టిన పార్టీ ఏమైంది?. ప్రశాంత్ కిషోర్ ని ఎవరూ పట్టించుకోరు. టీడీపీ రాసి ఇచ్చిన స్క్రిప్ట్‌నే పీకే చదువుతున్నారని అంటూ విమర్శలు గుప్పించారు.

## ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- 11న భద్రాద్రిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం
- సిఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం

**ఖమ్మం, మార్చి4(పీపుల్స్ మోటివేషన్) :**

పేదవాడికి తోడు నీడగా ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. విద్యా, వైద్యం, మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి భద్రాద్రి రాములవారి సన్నిధిలో ప్రారంభి స్తారని మంత్రి పొంగులేటి తెలిపారు. సోమవారం నాడు సత్తుపల్లిలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ప్రజలు ఆశించిన మేరకు పరిపాలన సాగిస్తున్నామని చెప్పారు. సింగరేణి ప్రభావిత ప్రజలను సింగరేణి అధికారులు ఆదుకోవాలని చెప్పారు. రెవిన్యూ సెక్టార్‌లో అవినీతికి పాల్పడకుండా అధికారులు పనిచేయాలని సూచించారు. టీఎస్పీఎస్సీ ద్వారా పారదర్శకంగా నియామకాలు చేపడతామని అన్నారు. ఇప్పటికే సుమారు 22 వేల ఉద్యోగాల ఇచ్చామని చెప్పారు. మెగా డీఎస్సీని ప్రకటించామని.. 11 వేల ఉద్యోగ నియామకాలను పార్లమెంట్ ఎన్నికల కోడ్‌కు ముందుగానే చేపడతామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పద్ధతులు మానుకోవాలని.. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు మంచిచేసేలా అధికారులు ముందుకు వెళ్లాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ధరణి అప్లికేషన్లను యుద్ధప్రాతిపదికన పరిష్కరించేలా మండల స్థాయిలో అధికారులతో కమిటీ ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఓ వైపు అభివృద్ధి పథకాలతో ముందుకు సాగుతుంటే బిఆర్ఎస్ తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు అడ్డుపుల్లలు వేస్తోందని , బీఆర్ఎస్ వైఖరిని ప్రజలు అసహ్యించుకుంటున్నారని.. పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటును గెలవనీయబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

మంగళవారం । మార్చి । 05 । 2024

జనరల్ న్యూస్ 05

# తిరుపతిలో అభ్యర్థుల ఎంపికపై తీవ్ర ఉత్కంఠ

**అమరావతి, మార్చి4(పీపుల్స్ మోటివేషన్) :**

టెంపుల్ సిటీలో టిడిపి పోటీలో లేనట్టేననిపిస్తోంది. తిరుపతి నుంచి పోటీకి జనసేన పట్టు పడుతోందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. జనసేనాని పవన్ కళ్యాణ్ పోటీ చేస్తారని ముందు నుంచి జరుగుతున్న ప్రచారపై స్పష్టత లేకపోయినా బలమైన అభ్యర్థి కోసం మాత్రం జనసేన కసరత్తు చేస్తోంది. బలిజ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థి కోసం ప్లాన్ చేస్తున్న జనసేన.. లోకల్ లేకపోతే నాన్ లోకల్?కు ట్రై చేస్తోంది. జనసేన పరిశీలనలో ఇప్పటికే ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన బలిజ నేతల పేర్లు పరిశీలనలో ఉండడంతో తిరుపతి టికెట్ కోసం తీవ్ర ప్రయత్నం చేస్తున్న టిడిపి ఆశావాహుల్లో గందరగోళం నెలకొంది. జనసేన ప్రయత్నాలతో టిడిపి అశావాహుల్లో నిరుత్సాహం నెలకొంది. తిరుపతి ఆధ్యాత్మికంగానే కాదు రాజకీయంగా కూడా ప్రాధాన్యత ఉన్న అసెంబ్లీ సెగ్మెంట్. ఎన్టీఆర్, చిరంజీవి లాంటి సినీ రంగ ప్రముఖులను అసెంబ్లీకి పంపిన తిరుపతి నియోజకవర్గం అన్ని పార్టీలకు సెంటిమెంటే. దీంతో 2024 సార్వత్రిక ఎన్నికలు కీలకంగా మారాయి. వైసీపీకి చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న తిరుపతి ఈ ఎన్నికల్లో ఏ పార్టీ అభ్యర్థిని అధిపతి చేస్తుందో అన్న ఆసక్తి నెలకొంది. ఈ ఎన్నికలకు సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి దూరంగా ఉండగా ఆయన కొడుకు వారసత్వం అందిపుచ్చుకున్నారు. తిరుపతి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్?గా కొనసాగుతున్న భూమన అభినయ్ వైసీపీ సమన్వయకర్తగా బరిలో ఉన్నారు. ఇప్పటికే వైసీపీ అధిష్టానం కూడా భూమన అధినయ్?ను తిరుపతి అభ్యర్థిగా ప్రకటించగా పెద్ద ఎత్తున ప్రచారం కూడా ప్రారంభమైంది. డిప్యూటీ మేయర్?గా రెండేళ్ల కాలంలో చేసిన అభివృద్ధితోపాటు మాస్టర్ ప్లాన్ రోడ్లతో తిరుపతి రూపురేఖలను మార్చామంటూ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు అభినయ్. ఆత్మీయ సమావేశాలులతో వైసీపీ దూకుడు ప్రదర్శిస్తుండగా ప్రతిపక్షంలో ఉలుకు పలుకు లేని స్తబ్దత నెలకొంది. పొత్తుల అంశంతో పేచీ ఏర్పడింది. టిడిపితో జత కట్టిన జనసేన, కూటమిలో బిజెపి పొత్తు ఉంటుందన్న ప్రచారం కొలిక్కి రాకపోవడంతో ప్రత్యర్థిగా నిలిచే పార్టీ ఏదన్న దానిపై స్పష్టత రావడంలేదు. అయితే టిడిపి జనసేన తొలి ఉమ్మడి జాబితా ప్రకటన తర్వాత తిరుపతి నుంచి జనసేననే పోటీలో ఉంటుందన్న ప్రచారం జోరందుకుంది. ఉమ్మడి అభ్యర్థిగా తిరుపతి నుంచి జనసేనాని పవన్ కళ్యాణ్?ని పోటీ చేయించాలని టిడిపి హై కమాండ్ కూడా ఒత్తిడి తెస్తోందన్న ప్రచారం పెద్ద ఎత్తున సాగింది. ఈ విషయంపై పవన్ కళ్యాణ్ క్లారిటీ ఇవ్వకపోయినా టెంపుల్ సిటీలో జనసేననే పోటీలో ఉండాలన్న దానిపై ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. 2009లో ప్రజారాజ్యం అధినేతగా చిరంజీవి తిరుపతి నుంచి పోటీ చేసి గెలవడం, మరోవైపు బలిజ సామాజిక వర్గం అధికంగా ఉన్న తిరుపతిలో పవన్ కళ్యాణ్?కు సంపూర్ణ మద్దతు ఉంటుందన్న అభిప్రాయం తిరుపతిలో జనసేన పోటీ చేసేందుకు కారణమన్న అభిప్రాయం పొలిటికల్ సర్కిల్స్?లో పెద్ద ఎత్తున వినిపిస్తోంది. ఇందులో భాగంగానే తిరుపతి నుంచి పవన్ కళ్యాణ్ పోటీ చేసినా, చేయకపోయినా జనసేన మాత్రం ఆధ్యాత్మిక నగరంలో పోటీకి పట్టుబడుతున్నట్లు స్పష్టమవుతుంది. ఈ నేపథ్యంలోనే అభ్యర్థి ఎంపికలో కసరత్తు చేస్తోంది. ఇప్పటికే తిరుపతి నుంచి అధినేత పోటీ చేయకపోతే టికెట్టును ఆశిస్తున్న వారిలో ప్రముఖంగా ఇద్దరి పేర్లు వినిపిస్తున్నాయి. పవన్ కళ్యాణ్ అభిమానిగా తిరుపతి జనసేన ఇన్చార్జిగా కొనసాగుతున్న కిరణ్ రాయల్ ప్రధాన పోటీని ఇస్తున్నారు. మరోవైపు చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడిగా ఉన్న పసుపులేటి హరిప్రసాద్ కూడా టికెట్ కోసం ప్రయత్నించారు. తిరుపతి అసెంబ్లీ నుంచి లోకల్ లీడర్?కు ప్రాధాన్యత ఇస్తే తిరుపతి అసెంబ్లీ జనసేన ఇన్చార్జ్ కిరణ్ రాయల్?కు ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉండగా, ఆర్థికంగా బలమైన నాన్ లోకల్ కోసం జనసేన ప్రయత్నిస్తే ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని నేతల పేర్లను పరిశీలించే అవకాశం ఉందని స్పష్టమవుతుంది. ఇందులో భాగంగానే నిన్న చిత్తూరు వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నిన్న పవన్ కళ్యాణ్?తో భేటీ అయ్యారు. తిరుపతి నుంచి జనసేన అభ్యర్థిని బరిలో దింపాలన్న ఉద్దేశంతోనే ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు పవన్ కళ్యాణ్ భేటీ సమయంలో కిరణ్ రాయల్ కూడా ఉన్నారని తెలిసింది. కిరణ్ రాయల్?ను హైదరాబాదుకు పిలిపించిన జనసేన అధినేత ఈ మేరకు చర్చించారని కూడా తెలుస్తోంది. గతంలో ప్రజారాజ్యం చిత్తూరు జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన అరణి శ్రీనివాసులును పార్టీలో చేర్చుకొని తిరుపతి జనసేన టికెట్ కేటాయించాలని పవన్ కళ్యాణ్ భావిస్తున్నట్లు పెద్ద చర్చే నడుస్తోంది. మరోవైపు గతంలో రాజంపేట పార్లమెంటు టిడిపి అభ్యర్థిగా ప్రకటించిన గంటా నరహరి పేరు కూడా ప్రముఖంగానే వినిపిస్తోంది. తిరుపతి టికెట్ జనసేనకు కేటాయిస్తే టిడిపిని వీడి పార్టీలో చేరెందుకు గంటా నరహరి ప్రయత్నాలు కూడా ముమ్మరం చేశారు. ఇక ఉమ్మడి చిత్తూరు జిల్లాలో బలిజ సామాజిక వర్గానికి ఒకప్పుడు పెద్దదిక్కుగా ఉన్న డీకే ఆదికేశవులు కుటుంబం కూడా జనసేన టికెట్?ను ఆశిస్తున్నట్లు పెద్ద ప్రచారమే జరుగుతుంది. డీకే ఆదికేశవులు కుటుంబం నుంచి వారసురాలిగా ఆయన మనవరాలు చైతన్య ఇప్పటికే జనసేనలో చేరారు. చిత్తూరు, శ్రీకాళహస్తి అసెంబ్లీ సెగ్మెంట్లను ఆశించిన చైతన్య అక్కడ అవకాశం దక్కకపోవడంతో తిరుపతిలో పోటీకి ఛాన్స్ ఇస్తారేమోనన్న ఆశతో చైతన్య ఉన్నారు. ఇలా జనసేనలో పోటీకి ఒకరిద్దరు నేతలు తీవ్రంగా ప్రయత్నిస్తుండటంతో టిడిపి ఆశావాహుల్లో నిర్లిప్తత నెలకొంది. తిరుపతికి పెరిగిన పోటీ జనసేన టిడిపిలో పెరిగిపోవడంతో హఠాత్తుగా మరికొన్ని పేర్లు తెరమీదకి రావడం చర్చగా మారింది. తిరుపతి అసెంబ్లీ టిడిపికి సెంటిమెంట్?గా మారిన నేపథ్యంలో అరడజను మంది ఆశావాహులు తిరుపతి నుంచి టిడిపినే బరిలో ఉంటుందన్న ఆశతో ఉన్నారు. తిరుపతి టిడిపి ఇన్చార్జిగా ఉన్న సుగుణమ్మతోపాటు తిరుపతి పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు నరసింహ యాదవ్, బలిజ సామాజిక వర్గానికి చెందిన సంఘం నేతలు ఊకా విజయ్ కుమార్, కోడూరు బాలసుబ్రమణ్యం, జెబీ శ్రీనివాస్ లాంటి వారు కూడా ఇంకా టికెట్ వస్తుందేమో ఈ ఎన్నికల్లో అదృష్టాన్ని పరీక్షించుకునే అవకాశం దక్కుతుందేమోనన్న ఆశతో ఉన్నారు. ఇప్పటికే టిడిపి పలువురు పేర్లతో ఐవిఆర్ఎస్ కూడా నిర్వహించినా తిరుపతిలో టిడిపికి పోటీ చేసే ఛాన్స్ జనసేన ఇవ్వదన్న ప్రచారమే నడుస్తోంది. టిడిపి హై కమాండ్ పవన్ తప్ప మరొకరు పోటీ చేస్తే తిరుపతి టికెట్?ను జనసేనకు కేటాయించే అవకాశం ఉండదన్న ఆశతోను ఆశావాహులు ఉన్నారు. ఏది ఏమైనా తిరుపతి అధిపతి అయ్యే అభ్యర్థి ఎవరన్నా దానిపై ఓటర్లలో కన్ఫ్యూజన్ మాత్రం పెద్ద ఎత్తునే ఉంది. తిరుపతి నుంచి పోటీ చేసే అవకాశం జనసేనకేనా లేదంటే టిడిపినే పోటీలో ఉంటుందా అన్నదానిపై స్పష్టత ఇవ్వని రెండు పార్టీల అంతర్మధనం కేడర్?లో అయోమయానికి కారణం అయ్యింది. అసలు పోటీ చేసేది ఎవరు బరిలో ఉండే పార్టీ ఏది అన్న కన్ఫ్యూజన్ తిరుపతి ప్రజలను పట్టిపీడిస్తోంది.

# బస్సుల కొనుగోళ్లలో ప్రభుత్వానికి మోసం

- రవాణాశాఖకు పన్నుల ఎగవేత..ఆదాయానికి గండి
- నారాయణ అనుచరుల ఇల్లపై దాడుల్లో నగదు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి

**నెల్లూరు, మార్చి4(పీపుల్స్ మోటివేషన్) :**

నెల్లూరు నగరంలో మాజీ మంత్రి నారాయణ అనుచరుల ఇళ్లలో జరిగిన పోలీస్ సోదాల విషయంలో ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి మీడియాకు వివరాలు తెలియజేశారు. రాజకీయాలకు ఈ సోదాలకు సంబంధం లేదని ఆయన స్పష్టత ఇచ్చారు. నారాయణ విద్యాసంస్థల పేరుతో బస్సుల కొనుగోలు వ్యవహారంలో ప్రభుత్వాన్ని మోసం చేయాలని చూశారని, రవాణా శాఖకు రావాల్సిన ఆదాయానికి గండి కొట్టాలని ప్రయత్నించారని.. అందుకే ఆ కేసుతో సంబంధం ఉన్న అందరి ఇళ్లలో సోదాలు చేపట్టామని తెలిపారు. నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీకి అనుబంధంగా ఇన్స్ పైరా అనే సంస్థ ఉందని తెలిపారు ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి. ఆ సంస్థకు పునీత్ అనే వ్యక్తి డైరెక్టర్ గా ఉన్నారని, నారాయణ విద్యాసంస్థల్లో కూడా ఆయన డైరెక్టర్ గా ఉన్నారని చెప్పారు. 2023 జూన్ లో ఇన్స్ పైరా అనే కంపెనీ నారాయణ విద్యా సంస్థలతో ఒక ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు ఎస్పీ. ఈ ఒప్పందం ప్రకారం 92 కొత్త బస్సుల కోసం రూ. 20.8 కోట్లకు ఇన్స్ పైరా సంస్థ ఆర్డర్ పెట్టిందని, అయితే ఇన్ వాయిస్ మాత్రం నారాయణ విద్యా సంస్థల పేరు మీద తీసుకున్నారని ఆయన వివరించారు. వాస్తవానికి విద్యా సొసైటీ కి చెందిన వాహనాలకు పన్ను తక్కువగా ఉంటుంది. అందుకే ఇన్స్ పైరా సంస్థ ఇక్కడ నారాయణ విద్యా సంస్థల పేరు వాడుకుందని అంటున్నారు నెల్లూరు జిల్లా ఎస్పీ. అయితే ఈ కేసులో జిల్లా రవాణా శాఖ అధికారికి ఈ గోల్ మాల్ పై సమాచారం అందిందని, ఆ సమాచారం ఆధారంగా తాము విచారణ చేపట్టామని, సోదాలు చేశామని చెప్పారాయన. బస్సులను నారాయణ సంస్థ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించినా.. ప్రతి నెలా ఇన్స్ పైరా సంస్థ ఆ బస్సులకు సంబంధించి అ÷–దదెను నారాయణ సంస్థలనుంచి వసూలు చేయడం విశేషం. వాహనాలను ఇన్స్ పైరా కొన్నా కూడా వాటిని నారాయణ సంస్థ కొన్నట్టు రవాణా శాఖకు చూపించారు. మరి వాటి యజమాని నారాయణ విద్యాసంస్థ అయితే.. ఇన్స్ పైరా కు సదరు సంస్థ అ÷–దదె ఎందుకు చెల్లిస్తోందనేదే ఇక్కడ అసలు ప్రశ్న. అంటే ఇక్కడ గోల్ మాల్ చేసి, ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టారని పోలీసులు తేల్చారు. నెల్లూరు జిల్లా రవాణా శాఖ అధికారులు బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగంలోకి దిగారు. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్నవారి ఇళ్లపై దాడులు చేశారు. ఈ దాడుల్లో కోటీ 81లక్షల రూపాయల సొమ్ము స్వాధీనం చేసుకున్నారు. ఈ సొమ్ముకి సదరు యజమానులు లెక్క చూపించకపోవడం విశేషం. దీన్ని ఆదాయపు పన్ను శాఖకు అప్పగిస్తున్నట్టు తెలిపారు పోలీసులు. తప్పుడు డాక్యుమెంట్ల తో వాహనాలను రిజిస్ట్రేషన్ చేసిన కేసులో పూర్తి స్థాయి విచారణ చేపట్టామన్నారు. ఈ వ్యవహారంలో పునీత్ పై కేసు నమోదు చేశామని, విచారణ కొనసాగుతోందని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి చెప్పారు. డైరెక్టరేట్ ఆఫ్ రెవిన్యూ ఇంటలిజెన్స్ విభాగం ఈ మోసాన్ని గుర్తించిందని తెలిపారు డీటీసీ చందర్. రవాణా శాఖ కమిషనర్ కు ఫిర్యాదు రావడంతో ఆయన ఆదేశాల మేరకు తాము విచారణ చేపట్టామన్నారు. మొత్తం 92 వాహనాలు కొనుగోలు చేశారని, నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుపై రిజిస్ట్రేషన్ చేయించి పన్ను ఎగ్గొట్టారని అన్నారు. రూ.10 కోట్లకు పైగా పన్ను చెల్లించాల్సి ఉండగా కేవలం రూ.22.25 లక్షలు మాత్రమే పన్ను కట్టారన్నారు. నారాయణ సంస్థకు నోటీస్ లు ఇచ్చి వివరణ తీసుకుంటున్నామని, అవసరమైతే ఆయా బస్సుల్ని సీజ్ చేస్తామని చెప్పారు డీటీసీ చందర్. బస్సుల రిజిస్ట్రేషన్లలో జీఎస్టీ అక్రమాలకు కూడా పాల్పడినట్టు గుర్తించామని అన్నారు.

# విజయవాడ సీఐడీ ఎస్పీగా మలికాగార్గ్ బదిలీ

**అమరావతి, మార్చి4(పీపుల్స్ మోటివేషన్) :**

తిరుపతి ఎస్పీ మలికాగార్గ్‌ను రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ సీఐడీ ఎస్పీగా బదిలీ చేసింది. ఆమె ప్లేస్ లో విజయవాడ శాంతి భద్రతల విభాగం డీసీపీ కృష్ణకాంత్ పటేల్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే.. తిరుపతి జిల్లా ఎస్పీగా బాధ్యతలు తీసుకున్న మూడు వారాల వ్యవధిలోనే ఆమెను మరో చోటికి బదిలీ చేయడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. కాగా, ఇటీవల బదిలీల్లో ప్రకాశం జిల్లా ఎస్పీగా ఉన్న మల్లికా గార్గ్ ను తిరుపతికి పంపించారు. తిరుపతి జిల్లాకు తొలి మహిళా ఎస్పీ వచ్చిందనుకున్నారు. ఆమె కూడా.. సంఘ వ్యతిరేక శక్తులపై ఉక్కుపాదం మోపుతానని అన్నారు. రాబోయే ఎన్నికల నిర్వహణలో సమర్థవంతంగా సేవలు అందిస్తానని ప్రకటించారు. కానీ ఆమె తన పోస్టులో కుదురుకునే లోపే బదిలీ చేయడం అనుమానాలకు తావిస్తోంది. అధికారంలో ఉన్న వైసీపీకి చెందిన ముగ్గురు ప్రజాప్రతినిధుల నుంచి ఒత్తిడులు రావడంతోనే మల్లికా గార్గ్ ను బదిలీ చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతకుముందు ప్రకాశం ఎస్పీగా ఉన్న మలికాగార్గ్.. ఫిబ్రవరి 1వ తేదీన తిరుపతి ఎస్పీగా బదిలీ అయ్యారు. ఆమెను తిరుపతి రానివ్వకుండానే బదిలీ చేయించాలని అధికార పార్టీ నాయకులు ప్రయత్నించినా సఫలం కాలేదు. ఆఖరికి ఫిబ్రవరి 12న తిరుపతి ఎస్పీగా మలికాగార్గ్ బాధ్యతలు చేపట్టారు. విధుల్లో నిక్కచ్చిగా, తటస్థంగా, చట్ట ప్రకారం వ్యవహరించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఏ రాజకీయ పక్షానికి అనుకూలంగా పనిచేయొద్దని, నిబంధనల ప్రకారం ముందుకెళ్లాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. తిరుపతి లోక్‌సభ ఉపఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్న అక్రమాలు, నమోదైన కేసులపైనా దృష్టి సారించారు. ఆ కేసులను పక్కదారి పట్టించిన వ్యవహారంపై ఆమె ఎన్నికల సంఘానికి ఏదైనా నివేదిక సమర్పిస్తే.. సార్వత్రిక ఎన్నికల వేళ తమకు మరింత ఇబ్బందిగా మారుతుందని వైకాపా నాయకులు భావించినట్టు సమాచారం. దీనికితోడు వచ్చే ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడే అవకాశం ఉండదనే ఉద్దేశంతో బదిలీ చేయించినట్లు పోలీసు వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. మలికాగార్గ్ 2015 క్యాడర్ ఐపీఎస్ అధికారిణి. అంతర్ క్యాడర్ బదిలీల్లో భాగంగా ఆమె పశ్చిమ బెంగాల్ నుంచి ఆంధ్రప్రదేశ్ కు వచ్చారు. తొలుత కృష్ణా జిల్లా అడిషనల్ ఎస్పీగా పనిచేశారు. 2021 జులైలో ప్రకాశం జిల్లా ఎస్పీగా వచ్చారు. నిజాయతీగా వ్యవహరిస్తారని, నేరస్తుల పాలిట కఠినంగా వ్యవహరిస్తారని ఆమెకు పేరుంది..........

# సీఎం జగన్ సమక్షంలో.. వైసీపీలో చేరిన భూమా కిషోర్ రెడ్డి

**అమరావతి, మార్చి4(పీపుల్స్ మోటివేషన్) :**

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల వేళ చాలా మంది పార్టీలు మారుతున్నారు. అధికార వైసీపీలోకి భారీగా చేరికలు కనిపిస్తున్నాయి. ఆళ్లగడ్డ బీజేపీ ఇన్‌ఛార్జి భూమా కిషోర్ రెడ్డి సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరారు. సోమవారం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఆయన.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. భూమా కిషోర్ రెడ్డితో పాటు భూమా వీరభద్రారెడ్డి, గంధం భాస్కర్‌రెడ్డి, అంబటి మహేశ్వరరెడ్డి, పలువురు స్థానిక బీజేపీ నేతలు కూడా వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి (నాని), వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# గువ్వలచెరువు ఘాట్లో రోడ్డు ప్రమాదం

**అమరావతి, మార్చి4(పీపుల్స్ మోటివేషన్) :**

ఘాట్ రోడ్లలో ప్రయాణం అంటేనే గుండెల్లో గుబులు పుడుతుంది. ముఖ్యంగా రాత్రి ప్రయాణాలు అంతకుమించి భయాన్ని కలిగిస్తాయి. ఇదే క్రమంలో కడప జిల్లాలోని గువ్వలచెరువు ఘాట్ మొదటి మలుపు వద్ద జరిగిన ప్రమాదం తీవ్రత తక్కువైనా అందర్నీ భయభ్రాంతులకు గురిచేస్తుంది. అతివేగంగా వచ్చిన లారీ.. బస్సును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఓ ప్రయాణికుడు మృతి చెందాడు. కడప జిల్లాలోని గువ్వల చెరువు ఘాట్ ప్రమాదాలకు నిలయంగా మారింది. నిత్యం అక్కడ ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే ఉంది. గతంలో గువ్వలచెరువు ఘాట్లో అనేక ప్రమాదాలు జరిగాయి. భారీ యాక్సిడెంట్లు నమోదు అయ్యే ఈ ప్రాంతాల్లో చాలా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించినప్పటికీ ఘాట్ రోడ్లలో అతివేగంగా ప్రయాణించడంతోనే ఈ ప్రమాదాలు జరుగుతున్నట్లు అర్థమవుతుంది. అర్ధరాత్రి జరిగిన సంఘటన కూడా ఎందుకు నిదర్శనమే. కడప నుంచి బెంగళూరుకు బయలుదేరిన ఆర్టీసీ బస్సు అలానే రాయచోటి నుంచి కడపకు బయలుదేరిన లారీ రెండు కూడా ఢీకొన్నాయి. గువ్వల చెరువు ఘాట్ మొదటి మలుపులో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఘాట్ రోడ్డు?లో దిగుతున్న లారీ అతివేగంగా రావటం అలాగే ఘాట్ పైకి ఎక్కుతున్న బస్సు టర్నింగ్ దగ్గర స్లోగా ప్రయాణించడంతో అతివేగంగా వచ్చిన లారీ బస్సును ఢీకొంది. బస్సులో 27వ నెంబర్ సీటు వద్ద కూర్చున్న ప్రయాణికుడిని లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బస్సును ఢీ కొట్టిన తరువాత లారీ వేగం తగ్గకుండా అదే స్పీడ్?లో వస్తుండటంతో బస్సును గువ్వలచెరువు ఘాట్లో లోయలో పడింది. ఏదేమైనా ఘాట్లో ప్రమాదాల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయటం ప్రమాదాలు జరిగే ప్రదేశంలో ప్రమాద హెచ్చరికలు జారీ చేయడం వంటివి చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు. నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతున్న గువ్వల చెరువు ఘాట్లో పోలీస్ పీకేటింగ్ కూడా ఏర్పాటు చేయాలని స్థానికులు భావిస్తున్నారు. గువ్వల చెరువు ఘాట్ రెండు జిల్లాలకు మధ్య ఉంటుంది ఇటు కడప అటు అన్నమయ్య జిల్లాలకు బోర్డర్గా ఉన్న గువ్వల చెరువు ఘాట్లో ప్రమాదాలు జరిగినప్పుడల్లా పోలీసులకు పెద్ద సవాలుగా మారుతోంది.

# జనసేన రెండో జాబితాపై పవన్ కసరత్తు

**10మందితో రెండో జాబితా ప్రకటించే అవకాశం**

**అమరావతి, మార్చి4(పీపుల్స్ మోటివేషన్) :**

ఏపీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ దూకుడు పెంచారు. జనసేన అభ్యర్థుల రెండో జాబితా విడుదలకు కసరత్తు చేస్తున్నారు. పవన్ రెండో లిస్టును ప్రకటించే అవకాశం ఉంది. టీడీపీతో పొత్తులో భాగంగా 24 సీట్లలో పోటీచేస్తున్న జనసేన.. తొలి జాబితాలో ఐదుగురు అభ్యర్థులను ప్రకటించింది. తెనాలి నుంచి నాదెండ్ల మనోహర్, నెల్లిమర్ల నుంచి లోకం మాధవి, అనకాపల్లి నుంచి కొణతాల రామకృష్ణ, రాజానగరం నుంచి బత్తుల బలరామకృష్ణ , కాకినాడ రూరల్ నుంచి పంతం నానాజీ పేర్లను ప్రకటించింది. ఇక రెండో జాబితాలో 10మంది అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. విజయవాడ వెస్ట్, అవనిగడ్డ, రాజోలు, నర్సాపురం, నిడదవోలు, విశాఖ సౌత్, చీరాల, తిరుపతి, గుంటూరు వెస్ట్, చీరాల లేదా దర్శిస్థానానికి అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. దాంతోపాటు తిరుపతి నుంచి కూడా పోటీకి జనసేన పట్టు బడుతోంది. అంతేకాకుండా.. బలిజ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థి కోసం ప్రయత్నంచేస్తున్నట్లు సమాచారం.. జనసేన పరిశీలనలో ఉమ్మడి చిత్తూరు జిల్లా బలిజ నేతల పేర్లు ఉన్నట్లు చెబుతున్నారు. సరైన అభ్యర్థిని బరిలోకి దించేలా పవన్ కల్యాణ్ ముందస్తుగా ప్లాన్ చేసుకుంటున్నట్లు చెబుతున్నారు. ఇక ఈ రెండో జాబితాలో తను పోటీ చేసే స్థానంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ క్లారిటీ ఇవ్వనున్నారా.? లేదా.? అనేది ఆసక్తికరంగా మారింది. కాగా, ముందస్తుగా కొందరు అభ్యర్థుల పేర్లను ప్రకటించిన తర్వాత.. మూడో జాబితాలో పోటీచేసే అన్ని స్థానాల అభ్యర్థుల పేర్లను ప్రకంటించనున్నట్లు సమాచారం.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఎన్నికలే లక్ష్యంగా బిజెపి ఎత్తులు !

సార్వత్రిక ఎన్నికలకు ముందు జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటి తనకు తిరుగులేదన్న సంకేతాలు ఇచ్చింది. ఈ ఫలితాలు సార్వత్రిక ఎన్నికలపై పెద్దా ప్రభావం చూపవని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే లాంటి వారు కొట్టి పారేసినా.. ప్రజల్లో నాటుకున్న భావనలను మాత్రం తోసిపుచ్చలేం. తాజా పరిస్థితులు, బిజెపి వేస్తున్న అడుగులు మరోమారు విజయంపై ధీమాలో కమలనాథులు ఉన్నారు. బీజేపీకి జాతీయ స్థాయిలో మరింత బలాన్ని ఇచ్చింది. అలాగే రేపు జరగగబోయే వివిధ రాష్ట్రాల ఎన్నికలతో పాటు, సార్వత్రిక ఎన్నికలు కూడా బూస్ట్ కానుంది. తెలంగాణ లాంటి రాష్ట్రాల్లో ముమ్ముందు మేలు చేస్తుందనే భావన ఉంది. ఈశాన్య రాష్ట్రాల ఫలితాలు దేశ రాజకీయాలను ప్రభావితం చేయలేక పోయినా.. దేశంలో అంతటా బిజెపికి బలం ఉందని చెప్పుకోవడానికి పనికి వస్తుంది. చిన్న రాష్ట్రాలనైనా గుప్పిట పెట్టుకోవాల్సిందే అన్నది బిజెపి రాజకీయం. దేశ రాజకీయాలు ప్రధానంగా ఉత్తర భారతదేశం చుట్టూనే తిరుగుతూ ఉంటాయి. కాబట్టే ఇటు ఈశాన్య రాష్ట్రాలను జాతీయ పార్టీలు పెద్దగా పట్టించుకోలేదు. అక్కడ లోక్‌సభ స్థానాలు కూడా చాలా తక్కువ కావడం అందుకు మరో కారణం. కానీ బిజెపి వచ్చాక ఈ చిన్న రాష్ట్రాల్లో కూడా పాగా వేయాలన్న లక్ష్యంతో పనిచేసింది. ఈ క్రమంలోనే తెలంగాణలో కూడా పాగా వేయాలన్న పట్టుదలతో పనిచేసి 8 అసెంబ్లీ సీట్లను సాధించింది. అందుకే తెలంగాణపై వచ్చే ఎంపి ఎన్నికల కోసం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రధాని మోడీ ఇక్కడ అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిం చడంలో ఔచిత్యం కూడా ఇదే. ఎపిలోనూ పాగా వేయకున్నా బలపడాలన్న పట్టుదలతో ఉంది. ఇక లిక్కర్ స్కామ్‌లో దూకుడు వెనక ఎమ్మెల్సీ కవితను కూడా ఇరుకున పెట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. అటు ఎపిలోనూ ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడిని చేర్చడం ద్వారా అక్కడా రాజకీయ లబ్ది పొందే ప్రయత్నాల్లో బిజెపి ఉంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో సౌత్ గ్రూప్‌నకు డిప్యూటి సీఎం మనీష్ సిసోడియా సహకరించారని, సౌత్ గ్రూపులో కవిత కూడా ఉందని ఈడీ, సీబీఐలు చార్జ్ షీట్స్ కూడా దాఖలు చేశాయి. సిసోడియా ఆఫీసులోనే కొత్త మద్యం పాలసీ డ్రాఫ్ట్ తయారైందని సీబీఐకి పక్కా ఎవిడెన్స్ దొరికినట్లు ప్రచారం జరుగుతోంది. ఒకట్రెండు రోజుల్లో కవిత అరెస్ట్ తప్పదని బీజేపీ వర్గాలు బలంగా వాదిస్తున్నాయి. తెలంగాణలో బీఆర్ఎస్ పొత్తు తప్పకపోవచ్చన్న సంకేతాల కారణంగా దానిని నిర్వీర్యం చేయడం ద్వారా కాంగ్రెస్‌తో తలపడాలిన బీజేపీ యోచిస్తోంది. . కవిత అరెస్ట్ అయితే రాష్ట్రంలో బీజేపీ పుంజుకుంటుందా... బీఆర్ఎస్ అడ్వాంటేజ్ తీసుకుంటుందా, కాంగ్రెస్–బీఆర్ఎస్ కలిస్తే బీజేపీకి ఛాన్స్ ఉంటుందా... అన్నది వేరు విషయం. అయితే ప్రస్తుత సమీకరణాలను మాత్రం బిజెపి బాగా అధ్యయనం చేయడం ద్వారా రానున్న ఎన్నికల నాటికి బలోపేతం కావాలన్న లక్ష్యంతో పనిచేస్తోంది. వీటన్నింటిపై చర్చించేందుకే అమిత్ షా బీజేపీ రాష్ట్ర స్థాయిలో ఉన్న అగ్ర నాయకత్వాన్ని ఢిల్లీ పిలిపించి మాట్లాడినట్లు తెలుస్తోంది. అమిత్ షా రాష్ట్ర రాజకీయాల్లో తరచూ జోక్యం చేసుకుని ఎలా ముందుకు వెళ్లాలో సూచిస్తున్నారు. విచిత్రమేమంటే ఏడు దశాబ్దాల పాలనలో కాంగ్రెస్ అనుసరించిన సంస్కృతిని ప్రధానమంత్రి నరేంద్రమోద, అమిత్ షాలు అమలు చేస్తున్నారు. దర్యాప్తు సంస్థలను గుప్పిట్లో పెట్టుకోవడం, పార్టీల్లో సీనియర్లను పక్కన పెట్టడం, ముఖ్యమంత్రులను మార్చడం తదితర నిర్ణయాలన్నీ గతంలో కాంగ్రెస్ చేసిచూపింది. బిజెపి రాజకీయాల తీరు కాంగ్రెస్ సంస్కృతికి ఏ మాత్రం భిన్నంగా లేవనడానికి అనేక నిర్ణయాలు ఉదాహరణగా నిలుస్తాయి. ఈ మొత్తం వ్యవహారంలో అధికారమే లక్ష్యంగా మోడీ ద్వయం అడుగులు వేస్తోంది. మన్మోహన్ సింగ్‌ను కీలుబొమ్మ ప్రధానమంత్రిగా అభివర్ణించిన వారే మోడీ హయాంలో ఇప్పుడంతా కీలుబొమ్మలుగా మారారు. మోదీ హయాంలో బిజెపి కూడా కాంగ్రెస్ మాదిరే అధిష్ఠానవర్గాన్ని అత్యంత బలోపేతంగా మార్చి ప్రజలు, వారు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధుల అభిప్రాయానికి విలువలేకుండా నిర్ణయాలు తీసుకుంటున్నది. మోదీ హవా కూడా ఆయన ఆకర్షణ ఓట్లు తేగలిగినంత కాలమే సాగుతుంది. స్థానికంగా బలహీనులైన, కీలుబొమ్మలైన నేతలను ప్రోత్సహిస్తే కేంద్రం బలహీనపడ్డప్పుడు తదనుగుణంగా రాష్ట్రాల స్థాయిలో కూడా బిజెపి కుప్పకూలిపోతుంది. అయితే ఇకముందు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారన్న దానిపైనే భవిష్యత్ రాజకీయం ఆధారపడి ఉంటుంది. ఇకపోతే ఇటీవలి వరుస ఎన్నికల్లో బిజెపి మరింత బలపడుతుందే తప్ప బలహీనం కావడం లేదు. విపక్షాల్లో అనైక్యతే బిజెపి బలంగా మారింది.

ఇండియా కూటమి బలహీనతపైనే జాతీయ రాజకీయాల్లో ఇప్పుడు ఇదే చర్చ సాగుతోంది. జాతీయ స్థాయిలో బీజేపీకి వ్యతిరేకంగా కూటమి ఏర్పాటు ప్రయత్నాలు బలపడడం లేదు. అంతా కాంగ్రెస్ చుట్టే తిరుగుతున్నాయి. బీజేపీకి వ్యతిరేకంగా గళం వినిపిస్తున్న పార్టీలు ఒక్క తాటిపైకి రావడానికి కసరత్తు కూడా పెద్దగా జరగడం లేదు. బిజెపిని వ్యతిరేకిస్తున్న పార్టీలన్నీ కూడా అవకాశం కోసం చూస్తున్నాయి. బిజెపిని నిలువరించాలని అనుకుంటున్న శక్తులను కూడగట్టాలని కాంగ్రెస్ నేత రాహుల్ చూస్తున్నారు. అన్ని ప్రాంతీయ పార్టీలు జట్టుగా బీజేపీపై రాజకీయ పోరాటం కోసం ఎజెండా సిద్ధం చేసే కసరత్తు చేస్తే తప్ప ఫలితం ఉండదు. బిజెపిని వ్యతిరేకిస్తున్న ప్రాంతీయ పార్టీలు లెక్కలు వేస్తున్నాయి. ప్రాంతీయ పార్టీల కూటమి ఏర్పాటుపై మరింత వేగం పెంచే అవకాశం కోసం చూస్తున్నాయి.

# రామేశ్వరం కేసులో ఎన్ఐఏ విచారణ

**న్యూఢిల్లీ, మార్చి4(పీపుల్స్ మోటివేషన్) :**

బెంగళూర్ వైట్ ఫీల్డ్‌లో బిజీగా ఉండే రామేశ్వరం కేఫ్ వద్ద ఇటీవల జరిగిన బ్లాస్ట్‌తో ఒక్కసారిగా కలకలం రేగింది. పేలుడు జరిగిన వ్యక్తి కోసం పోలీసు బృందాలు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి. సీసీటీవీ ఫుటేజీలో ఓ వ్యక్తిని గుర్తించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయం ఆధారంగా అతనిని గుర్తిస్తామని పోలీసులు ప్రకటించారు. ఐఈడీ బాంబ్ పేలడం, బెంగళూర్ నడిబొడ్డున ఘటన జరగడంతో జాతీయ భద్రతా సంస్థ రంగంలోకి దిగింది. కేంద్ర హోం శాఖ ఆదేశాలతో ఎన్ఐఏ అధికారులు విచారణ ప్రారంభించారు. రామేశ్వరం కేఫ్ పేలుడుపై సర్వత్రా చర్చ జరుగుతోంది. పేలుడు ఘటనను సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు విచారిస్తున్నారు. పేలుడు ఘటన విచారణను ఎన్ఐఏకు అప్పగించే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తుందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఆదివారం నాడు ప్రకటన చేశారు. ఆ వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించింది. పేలుడు ఘటనను ఎన్ఐఏకు ఇస్తూ కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీచేసింది. మార్చి 1వ తేదీ శుక్రవారం నాడు రామేశ్వరం కేఫ్ వద్ద పేలుడు జరిగింది. ఓ వ్యక్తి వచ్చి టిఫిన్ ఆర్డర్ చేశాడు. ఫుడ్ తీసుకొని టేబుల్ వద్దకొచ్చాడు. అక్కడ టిఫిన్, బ్యాగ్ వదిలి వెళ్లాడు. ఆ తర్వాతే పేలుడు జరిగింది. సీసీటీవీ ఫుటేజీ సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొట్టింది. బ్రాండ్ బెంగళూరుని బాంబు బెంగళూరుగా మార్చారని, రామేశ్వరం కేఫ్ బాంబు పేలుడు కేసుని జాతీయ దర్యాప్తు సంస్థకు అప్పగించాలని బీజేపీ చేసిన వ్యాఖ్యలపై సీఎం సిద్ధరామయ్య తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై ప్రస్తుతం సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తు జరుపుతోందని.. అవసరమైతే ఈ కేసుని ఎన్ఐఏకు అప్పగించే అంశాన్ని తమ ప్రభుత్వం పరిశీలిస్తుందని చెప్పారు. బాంబు పేలుడు లాంటివి చిన్న ఘటనలు కావని.. ఇలాంటి వాటిపై రాజకీయ ప్రేరేపిత ప్రకటనలు చేయడం బీజేపీ మానుకోవాలని గట్టిగా సూచించారు. బ్రాండ్ బెంగళూరుని బాంబు బెంగళూరుగా మార్చారని బీజేపీ చేసిన ఆరోపణలపై సీఎం సిద్ధరామయ్య స్పందిస్తూ.. 'బీజేపీ హయాంలో నాలుగు బాంబు పేలుళ్ల ఘటనలు చోటు చేసుకున్నాయి. మరి దాన్ని ఏమని పిలవాలి? మంగళూరు కుక్కర్ పేలుడు జరిగినప్పుడు ఎవరు అధికారంలో ఉన్నారు? మల్లేశ్వరంలోని బీజేపీ కార్యాలయం ముందే పేలుడు సంభవించినప్పుడు, ఎవరు పాలిస్తున్నారు? అని విరుచుకుపడ్డారు. తాను బాంబు పేలుడు ఘటనకు మద్దతివ్వడడం లేదని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. కానీ.. దీనిపై బీజేపీ రాజకీయాలు చేయడం మానెయ్యాలని ఉద్ఘాటించారు. బాంబు పేలుడు వంటివి సిల్లీ ఘటనలు కావని, ఇలాంటి సంఘటనలపై ప్రభుత్వాలు ఎప్పుడూ సీరియస్‌గానే చర్యలు తీసుకున్నాయని.. ప్రజల భద్రత చాలా ముఖ్యమని ఆయన నొక్కి చెప్పారు. ఇదే సమయంలో.. తన రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ కర్ణాటక ప్రతిష్టను దిగజార్చిందని డిప్యూటీ సీఎం శివకుమార్ కూడా మండిపడ్డారు. రాజకీయ మైలేజ్ పొందడం కోసం ఈ అంశాన్ని బీజేపీ వాడుకుంటోందని.. ఈ క్రమంలో బెంగళూరుతోపాటు కర్ణాటక ప్రతిష్టను దిగజార్చుతోందని ధ్వజమెత్తారు. బీజేపీ హయాంలో జరిగిన ఘటనల్ని వాళ్లు మరిచిపోయి ఉండొచ్చని, అయితే వాటిపై రాజకీయాలు చేయడం తనకు ఇష్టం లేదని అన్నారు. ఇలాంటి సమయాల్లో వారు దేశ ఐక్యత, సమగ్రత, శాంతి గురించి తెలుసుకోవాలని అన్నారు. బీజేపీ నాయకులకు ప్రాథమిక అవగాహన లేదని.. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వారెవరూ 'బాంబు బెంగళూరు' వంటి మాటలు మాట్లాడరని కౌంటర్ ఇచ్చారు.

# భక్తులకు అండగా భగవంతుడు! (ఆధ్యాత్మిక చింతన)

**తిరుమల, మార్చి4(పీపుల్స్ మోటివేషన్) :**

భగవంతుడు ఎల్లవేళలా తనయందు భక్తి కలిగిన వారికి ఏదో రూపంలో అండగా ఉంటూనే ఉంటారు. శరణాగతి కోరుకుంటే అభయం ఇస్తుంటాడు. భక్తితో తనను శరుణు వేడుకున్న వారికి అండగా ఉంటానని మన పురాణాలు, ఉపనిశత్తులు చెబుతున్నాయి. మనం ఏ రూపంలో భక్తితో కొలిస్తే భగవంతుడు ఆ రూపంలో మనకు సాక్షాత్కరిస్తాడు. మానవుడు తాను కల్పించుకొనే మానవ సంబంధాలనే భగవంతునితో కల్పించు కొని... తద్వారా భగవంతునికి మరింత చేరువ కాగలడు. భగవంతునితో అవిచ్ఛిన్నమైన నిరంతర సాన్నిహిత్యం కలిగిన నాడు మానవుడు నిత్యానంద స్థితిని చేరుకుంటాడు. పురాణాలు, ఇతిహాసాల్లో ప్రహ్లాదాదులంతా ఇలాగే భక్తిని చాటారు. భగవంతుడు వారికి అండగా నిలిచాడు. అంటే భక్తికి భగవంతుడు వశమవుతాడన్నది సత్యం. ప్రతిఫలాపేక్ష లేకుండా తనను కొలువుమని గీతాచార్యుడు చెప్పాడు. ఆధునిక కాలంలోనూ ఇదే పద్ధి కొనసాగుతోంది. గుడికి వెళ్లడం భక్తితో చేయాలని అంటారు. భగవంతుని మీద పరిపూర్ణమయైన ప్రేమ కలిగి ఉండడమే భక్తి. అది అమృతానంద స్వరూపం. త్యాగరూపమైనది అయి ఏ కోర్కెలూ లేని స్థితిలో ఉండాలి. అదే మోక్ష అని నారద భక్తి సూత్రాలు చెబుతున్నాయి. భగవద్గీతలోని 'భక్తియోగం' భక్తి తత్వాన్నీ, లక్షణాల్నీ విపులంగా తెలిపింది. శ్రీమద్భాగవతం భగవద్భక్తుల లక్షణాలను, భక్తి స్వరూపాన్నీ సవిస్తరంగా ఆవిష్కరించింది. మానవునికి క్రోధం, శోకం లాంటి ఎన్నెన్నో అనుభూతులు ఉన్నా ప్రేమ లాంటి మధురమైన అనుభూతి మరేదీ లేదు! ప్రేమ పొందడం కన్నా ప్రేమించడం ఇంకా మధురం. మానవునికి స్వతహాగా ప్రేమించే లక్షణం ఉన్నా... ఆ ప్రేమ ఒక వ్యక్తికో, ఒక వస్తువుకో మాత్రమే పరిమితమవుతుంది. అప్పుడప్పుడు మాత్రమే కనిపిస్తూ, స్వార్థభావంతో కలుషితమౌతూ, విచ్ఛిన్నమైపోతూ ఉంటుంది. దీనినుంచి బయటపడి ప్రేమతత్వాన్ని అలవర్చుకుంటే భగవంతుడు వశమవుతాడని పురాణాలు చెబుతున్నాయి. నిష్కామంగా ప్రేమించడాన్ని సాధన చెయ్యాలి. ఈ జగత్తులో భగవంతుడు సర్వవ్యాప్తి. సమష్టి రూపమైన భగవంతుని పట్ల... సాధకులు చేసే 'నిష్కామప్రేమ' అనే ఈ ఉపాసనాక్రమానికి కూడా 'భక్తి' అనేదే వ్యవహార నామం. భక్తి సార్వజనీనం, భేదరహితం కావడంవల్ల నిజమైన భక్తిలో లోపాలు ఉండవు. అనంతమైన భగవత్తత్వానికి అనంతమైన కళ్యాణ గుణాలు, రూపాలు, నామాలు ఉన్నాయి! వాటిలో రాముడు, కృష్ణుడు, శివుడు, లలిత తదితర సంపూర్ణ దేవతామూర్తుల్ని ఉపాసనా సౌలభ్యం కోసం వేద, పురాణాలు మనకు అందించాయి. భక్తులు తమకు ఇష్టమైన ఒక దేవతా మూర్తిని స్వీకరించి, సమస్త దేవతలనూ, సమస్త జగత్తునూ ఆ మూర్తిలోనే ఉన్నట్టు భావించి, పరదేవతగా ఉపాసించడం ద్వారా భక్తిని కలిగి ఉండాలి. మనసు మరే ఇతర విషయాల మీద, ఇతర దేవతా రూపాల మీద కాకుండా... ఆ ఇష్టదేవతామూర్తి పైనే నిరంతరం లగ్నం కావాలి. భగవంతుడు అనేక విభూతులలో, అనేక కార్యాలు చేస్తూ, వేర్వేరు పేర్లతో, వేర్వేరు రూపాలతో, వేర్వేరు తత్వాలుగా కనిపిస్తాడు.

# పనిమనిషే కిడ్నాపర్

- చేరిన రెండ్రోజులకే చిన్నారి అపహరణ
- సిసి ఫుటేజ్ ఆధారంగా గంట్లో పట్టుకున్న పోలీసులు

**హైదరాబాద్, మార్చి4(పీపుల్స్ మోటివేషన్) :**

పనిమనిషిగా ఇంట్లో చేరిన రెండు రోజులకే 9 నెలల చిన్నారిని ఎత్తుకెళ్లిందో రాక్షసి. తల్లిదండ్రులు గమనించి.. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు... సీసీ ఫుటేజ్ ఆధారంగా... కొన్ని గంటల్లోనే కేసును ఛేదించారు. జహీరాబాద్‌లో నిందితురాలని పట్టుకున్నారు. చిన్నారిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. చిన్నారి దొరకడంతో అటు పేరంట్స్, ఇటు పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు. కాస్త ఆలస్యమయితే... నిందితురాలు... తప్పించుకునేదని పోలీసులు అన్నారు. హైదరాబాద్ పాతబస్తీలోని మాదన్నపేటలో జరిగిందీ కిడ్నాప్. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన షహనాజ్‌ఖాన్ అనే మహిళ... చిన్నారి ఇంట్లో రెండు రోజుల క్రితమే పనికి కుదిరింది. చిన్నారి ఆరోగ్యం సరిగాలేకపోవడంతో... చంచల్‌గూడలోని నర్సింగ్‌హోమ్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆ సమయంలోనే... చిన్నారి కిడ్నాప్ అయ్యింది. ఇంట్లో పని ముగించుకుని... ఆస్పత్రికి వచ్చిన షహనాజ్‌ఖాన్ ఎవరికీ తెలియకుండా పాపను ఎత్తుకెళ్లింది. చిన్నారి కనిపించకపోవడంతో... వెంటనే పోలీసులను ఆశ్రయించారు తల్లిదండ్రులు. సమీపంలోని సీసీ కెమరాలను పరిశీలించిన పోలీసులు... షహనాజ్‌ఖాన్ పాపను కిడ్నాప్ చేసినట్టు గుర్తించారు. ఆమె అక్కడి నుంచి ఎక్కడెక్కడికి వెళ్లిందని.. సీసీ ఫుటేజ్‌ను పరిశీలించారు. హైదరాబాద్ ఎంజీబీఎస్‌లో జహీరాబాద్ బస్సు ఎక్కినట్టు గుర్తించారు. వెంటనే జహీరాబాద్ పోలీసులను అప్రమత్తం చేశారు... మాదన్నపేట పోలీసులు. జహీరాబాద్ పోలీసులు వెంటనే... బస్టాండ్ దగ్గరకు చేరుకుని వేచి చూశారు. షహనాజ్‌ఖాన్ ఎక్కిన బస్సు కోసం ఎదురుచూశారు. ఆ బస్సు రాగానే అప్రమత్త మయ్యారు. చిన్నారితోపాటు బస్సు దిగిన షహనాజ్‌ఖాన్‌ను వెంటనే అదుపులోకి తీసుకున్నారు. చిన్నారిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. కిడ్నాప్ జరిగిన కొన్ని గంటల్లోనే పోలీసులు కేసును ఛేదించారు. చిన్నారిని సేఫ్‌గా పేరంట్స్‌కు అప్పగించారు. నిందితురాలు షహనాజ్‌ఖాన్... ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మహిళగా గుర్తించారు. అయితే... ఆమె చిన్నారిని ఎందుకు కిడ్నాప్ చేసింది...? ఎక్కడికి తీసుకెళ్లాలని అనుకుంది...? ఆమె వెనుక కిడ్నాప్ ముఠా ఉందా..? అన్న కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. చిన్నారి క్షేమంగా తమ చెంతకు చేరడంతో తల్లిదండ్రులు సంతోషపడుతున్నారు. పాప కిడ్నాప్ అయినట్టు వెంటనే గుర్తించడం... త్వరత్వరగా దర్యాప్తు జరగడంతో నిందితురాలిని పట్టుకోగలిగారు. చిన్నారులను కిడ్నాప్ చేసి... వారిని చిత్రహింసలు పెట్టి దివ్యాంగులుగా మారుస్తున్న ఘటన వెలుగుచూసింది. పిల్లలను దివ్యాంగులుగా మార్చి.. వారితో బెగ్గింగ్ చేయిస్తోంది ఈ ముఠా. ఈ మధ్య కాలంలో పిల్లల కిడ్నాప్‌లు ఎక్కువవుతున్నాయని... చిన్న పిల్లలను తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని సూచిస్తున్నారు పోలీసులు. గుర్తు తెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

# మహిళా సంక్షేమం మా లక్ష్యం

- మహిళలకు అండగా అనేక పథకాలు
- మంత్రి సీతక్క వెల్లడి

**హైదరాబాద్, మార్చి4(పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ, సంరక్షణ పథకాలు అద్భుతంగా అమలవుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలకు కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. ఉచిత బస్సు, 500కే గ్యాస్ పథకం, గృమజ్యోతి కింది 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మహిళలకు భరోసాగా మారిందని మంత్రి సీతక్క అన్నారు. మహిళా రక్షణతో పాటు, వారి కోసం చేపట్టిన వివిధకార్యక్రమాలపై అవగాహనా కార్యక్రమాలను చేపట్టనున్నారు. ఈసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించు కోవాలని అధికార భావిస్తోంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాల్లో భాగంగా పారిశుద్ధ్య కార్మికులు, డాక్టర్లు, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు, స్వయం సహాయక సంఘాల నాయకురాళ్లతో పాటు ప్రతిభ కలిగిన విద్యార్థినిలు, తదితర మహిళలకు గౌరవపూర్వక సన్మానం నిర్వహించాలని అనుకుంటున్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లతో పాటు ఇతర సంక్షేమ పథకాల లబ్దిదారులంతా ప్రబుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. 8న నియోజకవర్గ స్థాయిలో మహిళలతో సమావేశాలు నిర్వహించి, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించనున్నారు. ఇప్పటికే ఆర్టీసీలో ఉచిత ప్రయాణంలో మహిళలు ఆనందంగా ఉన్నారు. గ్యాస్ , గృహజ్యోతి పథకంతో మరింత ఆదరణదక్కింది. క్షేత్రస్థాయి సమస్యలకు పరిష్కారం ఇస్తున్న గొప్ప పాలకుడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మంత్రి సీతక్క పేర్కొన్నారు. క్షేత్రస్థాయి సమస్యలకు అద్భుతమైన పరిష్కారం చూపిస్తూ అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను రూపకల్పన చేశారని కొనియాడారు. అందులో భాగంగానే మహిళా సంక్షేమానికి సంబంధించి అపూర్వమైన కార్యక్రమాలను తమ ప్రభుత్వం చేపట్టిందన్నారు. కేంద్రం బేటీ బచావో బేటీ పడావో అంటూ కేవలం నినాదాలు ఇస్తున్న సమయంలో నిజంగా విద్యార్థులను చదివించి, సంరక్షిస్తున్న ప్రభుత్వం మనదే అని మంత్రి స్పష్టం చేశారు. రాజకీయ, పారిశ్రామిక రంగాలలోనూ మహిళల కోసం అనేక కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు.కేంద్రం గ్యాస్ ధరలు పెంచడంతో మహిళలకు భారంగా మారడంతో 500కే సిలిండర్ ఇస్తున్నామని సీతక్క అన్నారు. ఎన్నికలయ్యాక ధరలతో మోదడం మోడీకి అలవాటుగా మారిందన్నారు. బండి సంజయ్ ఇతర నేతలు నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఏ ఒక్కటి లేదన్నారు. బీజేపీ నాయకులు మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తుందన్నారు. మనకు విద్వేషాలు, కొట్లాటలు ముఖ్యం కాదు. గలగల పారే గోదావరి జలాలు కావాలన్నారు. స్వల్పకాంలోనే దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ అభివృద్ధిలో ముందుకు వెళుతోందని అన్నారు. గ్రామాలలో బిఆర్ఎస్ అరచకాలపై చర్చలు పెట్టి నాయకులను ఎక్కడిక్కడే నిలదీయాలని మంత్రి పిలుపునిచ్చారు.

# తెల్లం కాంగ్రెస్‌లో చేరడం ఖాయమేనా

- సిఎంతో భేటీపై ఊహాగానాలు

**హైదరాబాద్, మార్చి4(పీపుల్స్ మోటివేషన్) :**

బీఆర్ఎస్ కు చెందిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఇలా ఆయన సీఎంను కలవడం ఇది రెండోసారి. తాజాగా కుటుంబసభ్యులతో సహా వెళ్లి సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. వారితో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూడా ఉన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలంటూ ఓ వినతిపత్రాన్ని రేవంత్ రెడ్డికి తెల్లం వెంకట్రావు అందజేశారు. గతంలో గులాబీ పార్టీలోనే ఉన్న తెల్లం వెంకట్రావు అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రస్తుత రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. కానీ, కాంగ్రెస్‌లో ఆయనకు సీటు దక్కలేదు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరి టికెట్ దక్కించుకొని గెలిచారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 అసెంబ్లీ నియోకవర్గాలు ఉండగా.. భద్రాచలంలో మాత్రమే బీఆర్ఎస్ విజయం సాధించింది.కొంతకాలంగా ఈ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ లో చేరబోతున్నారని ప్రచారం జరుగుతోంది. తాజాగా సీఎం రేవంత్ రెడ్డిని రెండోసారి కలవడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. పార్లమెంటు ఎన్నికల వేళ అధికార కాంగ్రెస్ పార్టీలోకి ఇప్పటికే ఇతర పార్టీల నుంచి చేరికలు ప్రారంభం అయ్యాయి. తాజాగా అందుకే తెల్లం వెంకట్రావు కూడా హైదరాబాద్‌లో సీఎంను కలిసి చర్చలు జరిపినట్లు భావిస్తున్నారు.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

మంగళవారం । మార్చి । 05 । 2024



# తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం














- అన్ని విధాలా సహకారం అందిస్తాం
- ఆదిలాబాద్ కేంద్రంగా 6వేల కోట్ల పనులకు శ్రీకారం
- విద్యుత్, రైల్వే ప్రాజెక్ట్ పనులు ప్రారంభించిన ప్రధాని మోడీ
- తెలంగాణకు పెద్దన్నలా సహకరించాలన్న సిఎం రేవంత్
- ఆదిలాబాద్ పర్యటనలో ప్రధానికి ఘనంగా స్వాగతం

**ఆదిలాబాద్, మార్చి4(పీపుల్స్ మోటివేషన్) :**

కేంద్రంలోని భాజపా ప్రభుత్వం దేశాభివృద్ధికి కృషి చేస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఆదిలాబాద్‌లో రూ.7వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. రామగుండం ఎన్టీపీసీలో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని జాతికి అంకితం చేశారు. దీంతో పాటు రైల్వే అభివృద్ధి పనులను ప్రారంభించారు. దేశంలోని అనేక రాష్ట్రాలు అభివృద్ధిలో దూసు కెళ్తున్నాయి. తెలంగాణ ఏర్పడి పదేళ్లు అయింది. ఈ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని అన్నారు. పేదలు, దళితులు, ఆదివాసీల అభివృద్ధికి కృషి చేస్తుంది. గత పదేళ్లలో పేదరికం నుంచి 25 కోట్ల మంది బయటపడ్డారని మోదీ అన్నారు. ఆదిలాబాద్‌లో వర్చువల్ విధానంలో రూ.6 వేల కోట్ల ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన ఆయన.. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. 'రాష్ట్రాభివృద్ధికి సీఎం రేవంత్‌కు సంపూర్ణంగా సహకరిస్తాం. తెలంగాణలో గడిచిన పదేళ్లలో రూ.56 వేల కోట్లకుపైగా పనులు ప్రారంభించాం. అభివృద్ధిలో కొత్త అధ్యయనాన్ని లిఖించాం అని అన్నారు. అంబారీ - ఆదిలాబాద్ - పింపాలకుట్టీ రైల్వే విద్యుద్దీకరణను జాతికి అంకితం చేశారు. మంచిర్యాల జిల్లా రామగుండంలోని ఎన్టీపీసీ రెండో థర్మల్ పవర్ యూనిట్‌ని ప్రారంభించారు. దేశంలో నేడు జరుగుతున్న అభివృద్ధికి ఆదిలాబాద్ ఓ ఉదాహరణగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. రామగుండం ఎన్టీపీసీ స్టేజ్ వన్ పవర్ ప్లాంట్‌ను జాతికి అంకింత చేసిన ప్రధాన మంత్రి వర్చువల్‌గా పలు శంకుస్థాపనలు చేశారు. ములుగు, బేలాలో రెండు జాతీయ రహదారులకు, ఆరు ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడిన ప్రధాని తెలంగాణ ప్రజల కలల సాకారానికి కేంద్రం ఎప్పుడూ ముందే ఉంటుందని తెలియజేశారు. తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తవుతుందని... అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందాలని తాము ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు.అందుకే హైవేల నుంచి అన్ని విభాగాల్లో సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అందులో భాగంగా 56 వేల కోట్లు అభివృద్ధి పనులు చేపట్టామని తెలియజేశారు. ఆర్థిక వ్యవస్థ బలోపేతం అయితేనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని దాని ద్వారా దేశం బలపడుతోందని వివరించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వచ్చిన మోదీకి ఘన స్వాగతం పలికినట్టు రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వివిధ ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేసే వేదికపై మాట్లాడిన రేవంత్... మోదీని పెద్దన్నగా అభివర్ణించారు.. గత ప్రభుత్వ నిర్ణయాలతో విద్యుత్ సహా చాలా రంగాల్లో వెనుకబడ్డామని తెలిపారు. కేంద్రంతో ఘర్షణపూరిత వైఖరితో ఉంటే రాష్ట్రం అభివృద్ధిలో వెనుబడుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రానికి పెద్దన్నగా భావించి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని వేడుకున్నారు. పాలన విషయంలో, తెలంగాణ ప్రజల బాగోగుల విషయంలో తమకు ఎలాంటి భేషజాలు లేవని రేవంత్ అన్నారు. గుజరాత్‌లా అభివృద్ధి సాధించాలంటే తెలంగాణకు ప్రధానమంత్రి మోదీ సాయం కావాలని విజ్ఞప్తి చేశారు ప్రధానమంత్రి తమకు పెద్దన్న లాంటి వ్యక్తి అని విభజన చట్టంలోని చాలా విషయాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అలాంటి వాటిలో విద్యుత్ ఒకటని పేర్కొన్నారు. నాలుగువేల మెగావాట్లకు బందులు కేవలం 1600 మెగావాట్ల విద్యుత్ మాత్రమే సాధించామని పేర్కొన్నారు. మిగిలిన వాటిని త్వరగా క్లియర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. భారత్ ఐదు ట్రిలియన్ ఎకానమీని సాధించేందుకు తెలంగాణ ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి కంటోన్మెంట్‌లో రక్షణ శాఖ భూములు బదలాయించడం అభివృద్ధిలో మరో అడుగుగా అభివర్ణించారు. స్కైవేల నిర్మాణానికి ఎంతో సహకారిస్తుందన్నారు. అంతకు ముందు మాట్లాడిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి...తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి కేంద్రం అనేక విధాలుగా సాయం చేస్తుందని తెలిపారు. భవిష్యత్‌లో కూడా అలాంటి సాయం అందుతుందని భరోసా ఇచ్చారు. అన్ని విధాలా తెలంగాణ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న ప్రధానమంత్రికి ప్రజల తరుఫున కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. రామగుండంలో యూరియా కంపెనీని మోదీ ప్రారంభించారని తెలిపారు. వరంగల్‌లో వ్యాగన్ తయారీ కంపెనీకి శంకుస్థాపన చేశారన్నారు. రాష్ట్రంలో రూ.30 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు, తెలంగాణ నుంచి మూడు వందేభారత్ రైళ్లు ప్రారంభించారన్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు.రెండు రోజుల పర్యటన నిమితం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ చేరుకున్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలు పాల్గొనేందుకు ఆదిలాబాద్ వచ్చిన ప్రధానమంత్రికి తెలంగాణ గవర్నర్ తమిళిసై, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఇతర నేతలు స్వాగతం పలికారు. సోమవారం ఉదయం జిల్లాకు చేరుకున్న ప్రధానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన సభలో మోదీ పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా మోదీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రామగుండం ఎన్‌టీపీసీ పవర్ ప్లాంట్‌ను ప్రధాన మంత్రి జాతికి అంకితం చేశారు. ఒక ప్రధాన మంత్రి ఆదిలాబాద్‌కు రావడం 41 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి.

## రాష్ట్రాభివృద్ధిలో రాజీలేదు

- ఘర్షణాత్మక వైఖరి సరికాదు
- కేంద్రంతో సయోధ్యనే కోరుకుంటున్నాం
- ఆదిలాబాద్ సభలో సిఎం రేవంత్ రెడ్డి

**ఆదిలాబాద్, మార్చి4(పీపుల్స్ మోటివేషన్) :**

ప్రధాని మోదీ రాకను నాలుగు కోట్ల మంది ప్రజలు స్వాగతిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సత్సంభందాలు కలిగి ఉండాలని తెలిపారు. ఘర్షణ వాతావరణం వస్తే ప్రజలకు మంచిది కాదని చెప్పారు. ఎన్నికలప్పుడే రాజకీయాలని, తరవాత అభివృద్ధి ఎజెండా కావాలన్నారు. పదేపదే ఘర్షణాత్మక వైఖరి వల్ల నష్టపోయేది రాష్ట్రాల ప్రజలేనని అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత అనేక విషయాలను ప్రధాని దృష్టికి తీసుకని వెళ్లామన్నారు. రోణభూములు సహా అనేక విషయాలను పరిష్కరించారని అన్నారు. అదిలాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో రాష్ట్రానికికి మోదీ పెద్దన్నలాగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి రక్షణ శాఖ భూములు ఇచ్చినందుకు సిఎం రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తమ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సహకారం మరింత కావాలని కోరారు. రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి అవసరమైన కార్యాచరణ తీసుకున్నామని అందుకు సహకరించాలని కోరారు. ఎన్టీపీసీకి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు. 'మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారి తెలంగాణకు వచ్చిన ప్రధానికి స్వాగతం.. గత ప్రభుత్వ నిర్ణయాలతో విద్యుత్ ఉత్పత్తిలో వెనకబడ్డాం.. విభజన చట్టంలో 4 వేల మెగావాట్లకు బదులు 1600 మెగావాట్ల విద్యుత్ మాత్రమే సాధించాం.. మిగిలిన 2,400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి కేంద్రం సహకరించాలి' అని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో ఘర్షణ వైఖరి ఉంటే రాష్ట్రాభివృద్ధికి ఆటంకమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదిలాబాద్‌లో వివిధ అభివృద్ధి పనులను సోమవారం ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానితో పాటు గవర్నర్ తమిళిసై, సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంతో కలిసి ముందుకెళ్తామన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలన్నారు. ఎన్టీపీసీకి కాంగ్రెస్ ప్రభుత్వం సహకరిస్తుందని చెప్పారు. కంటోన్మెంట్ స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేసినందుకు ప్రధానికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. పెద్దన్నలా మోదీ సహకారం అందించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధిలో సహకరిస్తున్న ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రజల తరఫున ప్రధాని మోదీకి కృతజ్ఞతలు. ప్రాజెక్ట్‌లో మిగిలిన వాటికి అన్ని విధాలుగా సహకరిస్తాం. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారి తెలంగాణకు వచ్చిన ప్రధానికి సాదర స్వాగతం. గత ప్రభుత్వ నిర్ణయాలతో విద్యుత్ ఉత్పత్తిలో వెనుకబడ్డాం. కేంద్రంతో పదేపదే ఘర్షణాత్మకమైన వైఖరితో ఉంటే రాష్ట్ర అభివృద్ధి వెనుకబడు తుంది. రాష్ట్రాభివృద్ధి కార్యాచరణతో ముందుకెళ్తాం. మావైపు నుంచి ఎలాంటి భేషజాలు లేవు. గుజరాత్‌లా తెలంగాణ అభివృద్ధి చెందేందుకు మీ సహకారం కావాలి. ప్రధానమంత్రి అంటే మాకు పెద్దన్నలాంటివారు. విభజన చట్టంలో నాలుగువేల మెగావాట్లకు బదులు కేవలం 1600 మెగావాట్ల విద్యుత్ మాత్రమే సాధించాం. దేశంలో ఐదు ట్రిలియన్ ఎకానమీ సాధనకు తెలంగాణ సహకరిస్తుంది. కంటోన్మెంట్ రక్షణ శాఖ భూములను రాష్ట్రానికి బదలాయించారు. ఇది తెలంగాణ అభివృద్ధిలో కీలకమైన స్కైవేల నిర్మాణానికి ఇది ఉపయోగ పడుతుంది. ఆదిలాబాద్‌కు నీళు ఇవ్వాలంటే తుమ్మిడిహట్టి నిర్మించాలి. దీని కోసం భూసేకరణకు కావాల్సిన పరిహారాన్ని తెలంగాణ ప్రభుత్వం చెల్లిస్తుంది. రాష్ట్ర అభివృద్ధికి సహకరించండని కోరారు.

## డబ్బుకోసం దారుణ హత్య

- ఫోటో షూట్ కోసమని పిలిచి ఫోటో గ్రాఫర్ హత్య

**విశాఖపట్టణం, మార్చి4(పీపుల్స్ మోటివేషన్) :**

ఫోటోషూట్ కోసం ఫోటోగ్రాఫర్‌ని పిలిచి చంపేసి 10లక్షల విలువ చేసే కెమెరాను దొంగలించిన ఘటన వైజాగ్‌లో చోటు చేసుకుంది. పెళ్లిళ్లు, ఇతర ఫంక్షన్లకు ఫోటోలు తీసి జీవనం సాగిస్తున్న 23ఏళ్ళ సాయి పవన్ కళ్యాణ్ అనే యువకుడిని ఫోటో షూట్‌కి రమ్మని షణ్ముఖ్ అనే వ్యక్తి పిలిచాడు. వైజాగ్ నుండి రాజమండ్రికి చేరుకున్న పవన్ కళ్యాణ్‌ను తన స్నేహితులతో కలిసి రిసీవ్ చేసుకొని ముందుగా ప్లాన్ చేసినట్టుగా మర్డర్ చేసి కెమెరా సహా ఇతర సామాగ్రిని దోచుకున్నారు. ఫిబ్రవరి 29న పవన్ కళ్యాణ్ కనిపించట్లేదంటూ పోలీసులకు కంప్లైంట్ ఇచ్చారు పవన్ కళ్యాణ్ తల్లిదండ్రులు. కంప్లైంట్ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు, కోనసీమ జిల్లా మూలస్థానం వద్ద పవన్ కళ్యాణ్ మృతదేహాన్ని గుర్తించారు. ఫిబ్రవరి 26న ఈ హత్య జరిగినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో మొదటి ముద్దాయి షణ్ముఖ్, అతని స్నేహితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు కెమెరా కోసమే ఈ హత్య చేశారని నిర్ధారించారు. కాల్ డేటా ఆధారంగా ఈ కేసును ఛేదించామని, పవన్ కళ్యాణ్ వద్ద ఉన్న 10లక్షల విలువ చేసే కెమెరా కోసం తన స్నేహితులతో కలిసి ఈ హత్యకు పాల్పడ్డట్టు షణ్ముఖ్ ఒప్పుకున్నాడని పోలీసులు తెలిపారు. డబ్బు కోసం నేటి యువత ఎంతకైనా దిగజారుతుందని ఈ సంఘటన మరోసారి నిరూపించింది. డబ్బు యావలో యువత పక్కదారి పట్టాలకుండా, ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా ఉండేలా తల్లితండ్రుల నుండి పోలీసుల వరకు అందరు బాధ్యత వహించాలి.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# శ్రీలీలను వెంకీ కుడుముల పక్కన పెట్టారా ?

తెలుగు నటి శ్రీలీల గత సంవత్సరం అంతా తెలుగు సినిమాలతో చాలా బిజీగా ఉండేది. ఆమె తేదీలు దొరకటమే కష్టంగా వుంది అని పరిశ్రమలో ఒక టాక్ కూడా నడిచింది. నటుడు నితిన్ అయితే ఆమె ఎప్పుడు షూటింగ్ వస్తుంది, ఎన్ని గంటలు షూటింగ్ చేస్తుంది, ఆ కేటాయించిన గంటల్లో ఆమెతో ఎటువంటి సన్నివేశాలు చెయ్యాలి అనేదే మాకు పెద్ద ఛాలెంజ్ అని తన 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' చిత్ర ప్రచార సభల్లో చెప్పారు కూడా. మరి అంత బిజీగా వున్న శ్రీలీలని దర్శకుడు వెంకీ కుడుములతో చెయ్యబోయే తదుపరి సినిమాలో కూడా ఎందుకు తీసుకున్నారు అంటే దర్శకుడు వెంకీ ఆమే కావాలి అన్నారని, చెప్పారు నితిన్. గత సంవత్సరం శ్రీలీల చేసిన సినిమాలు వరసగా 'స్కంద', 'భగవంత్ కేసరి', 'ఆదికేశవ; 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' అలాగే ఈ సినిమాలకి కొనసాగింపుగా ఈ సంవత్సరం సంక్రాంతికి 'గుంటూరు కారం' విడుదలైంది. రెండు రోజుల క్రితం నితిన్, వెంకీ కుడుములు సినిమా 'రాబిన్ హుడ్' సినిమా షూటింగ్ గురించి తాజా సమాచారం ఇస్తూ ఒక అధికారిక ప్రకటన వచ్చింది. ఏమైందో ఏమో కానీ అందులో శ్రీలీల పేరు లేకపోవటం ఆసక్తికరం. ఈ సినిమాలో మొదట రష్మిక మందన్న కథానాయిక అనుకున్నారు, కానీ ఆమె అప్పట్లో హిందీ సినిమాతో బిజీగా ఉండటం వలన ఆమెకి బదులు శ్రీలీలని తీసుకున్నారు. కానీ ఇప్పుడు పంపిన అధికారిక ప్రకటనలో తారాగణం అంటూ నితిన్, వెన్నెల కిశోర్, రాజేంద్ర ప్రసాద్ పేర్లు చెప్పారు కానీ శ్రీలీల పేరు అందులో లేదు. అంటే శ్రీలీల ఈ మూవీ నుండి తప్పుకున్నారా, లేక నితిన్ అప్పుడు అన్న మాటలకి దర్శకుడు వేరే కథానాయికని పెట్టుకోవాలని అనుకున్నారా అనే విషయం మీద పరిశ్రమలో చర్చ నడుస్తోంది. ఇదిలా ఉండగా నితిన్ కి మంచి విజయాన్ని 'భీష్మ' సినిమాతో అందించిన దర్శకుడు వెంకీ కుడుముల దర్శకత్వంలో చేస్తున్న'రాబిన్‌హుడ్' చిత్రంలో పూర్తిగా భిన్నమైన లుక్ లో నితిన్ అలరించనున్నారు అని ఆ అధికార ప్రకటనలో చెప్పారు. ఈ సినిమా మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు. ఇది ఒక వినోదాత్మక యాక్షన్ అడ్వెంచర్ అని ఇందులో నితిన్ దొంగగా నటిస్తున్నారని చెప్పారు. ఆ ప్రకటన ప్రకారం దర్శకుడు ఇప్పుడు ఇంటర్వెల్ యాక్షన్ ఎపిసోడ్ షూటింగ్ ప్రారంభించారు అని తెలిసింది. రామ్-లక్ష్మణ్ మాస్టర్స్ ఈ యూనిక్ యాక్షన్ బ్లాక్‌ని ఇంట్రస్టింగ్‌గా డిజైన్ చేస్తున్నట్టుగా తెలిసింది.




# పెళ్లి సందడితో లగ్గం సినిమా

సుభిషి ఎంటర్‌టైన్‌మెంట్ పై వేణుగోపాల్ రెడ్డి నిర్మిస్తున్న సినిమా లగ్గం భీమదేవరపల్లి బ్రాంచి సినిమాతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న రమేష్ చెప్పాలఈ సినిమాకు రచన, దర్శకత్వం వహిస్తున్నారు. సాయి రోనాక్, ప్రగ్యా నగ్రా జంటగా నటిస్తున్న ఈ సినిమాలో రాజేంద్రప్రసాద్, రోహిణి, ఎల్.బి శ్రీరామ్, సప్తగిరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి కాసర్ల శ్యామ్ సాహిత్యం, చరణ్ అర్జున్ సంగీతం అందిస్తున్నారు. మన తెలుగు సంప్రదాయంలోని తెలంగాణ పెళ్లినీ కన్నుల విందుగా చూపించ బోతున్నామని, ప్రతి ఒక్కరు ఈ చిత్రం గురించి మాట్లాడుకుంటారని, కళ్ళ ముందు కొత్త ఎక్స్పీరియన్స్ ను ఉంచే ఈ సినిమా.. కొన్ని తరాలు గుర్తుంచుకునే చిత్రం అవుతుందని...' అని దర్శకుడు రమేష్ చెప్పాల నిర్మాత వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా.నటుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. 'ఇది వరకు తెలుగు సాంప్రదాయంలో జరిగే పెళ్లి కాన్సెప్ట్ తో చాలా చిత్రాలు వచ్చాయని, అందుకు భిన్నంగా ఈ లగ్గం సినిమా ఉండ బోతోందని తెలంగాణదనం ఉట్టిపడే విధంగా దర్శకుడు రమేష్ ఈ సినిమాను తేరకెక్కిస్తున్నాడని' అన్నారు. అన్ని రకాల హంగులతో దర్శకుడు లగ్గం యూనివర్స్ ను క్రియేట్ చేయబోతున్నాడని నటి రోహిణి తెలిపింది.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సమంత

తిరుమల శ్రీవారిని, తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత దర్శించుకుంది. సోమవారం ఉదయం ఆలయం వద్దకు చేరుకున్న సమంతకు ఆలయ అధికారులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి పుష్పాంజలి సేవలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు సమంత. ఇక అమ్మవారి దర్శనం అనంతరం సమంతకు పండితులు వేద ఆశీర్వాదం అందించారు. ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి సమంతకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అయితే సమంత తిరుచానూరు వచ్చిందని తెలియడంతో ఒక్కసారిగా సమంతను చూడడానికి అభిమానులు ఎగబడ్డారు. కొందరు ఆమెతో సెల్ఫీలు దిగారు. చాలారోజుల తర్వాత పద్మావతీ అమ్మవారి ఆలయానికి వచ్చిన సమంత చాలా సంతోషంగా నవ్వుతూ కనిపించారు.



Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com